వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

శనివారం, 24 ఆగష్టు, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

లారీ డ్రైవర్..నెలకు రూ.10లక్షలు

పందొమ్మిది లక్షల సబ్‌స్క్రైబర్లు.. ప్రతి వీడియోకి లక్షల్లో వీక్షణలు.. సంపాదనేమో నెలకి అక్షరాలా రూ.10లక్షలు. ఇదంతా చదువురాని, టెక్నాలజీపై పట్టులేని ఓ లారీడ్రైవర్ ఇంట్రడక్షన్. ఇలా చెబితే నమ్మేవాళ్లు తక్కువేగానీ నిజంగా ఇదే నిజం. అతగాడే డైనమేట్ రాజేశ్ రవానీ. మొదట్లో తనూ అందరి లాంటివాడే. గతుకుల రోడ్లపై లారీతో ముక్కుతూమూల్గుతూ వెళ్లడం.. హైవేలపై జామ్మంటూ దూసుకెళ్లడం.. సరుకులు దించడం, ఎత్తడం ఇదే పని. ఓసారి రోడ్డుపై బండి ఆగిపోతే.. చక్కగా స్టా వెలిగించి చికెన్ కూర వండుకున్నాడు. కష్టాల్లోనూ కమ్మని విందు ఆరగిస్తున్నానంటూ.. ఆ సంగతులన్నీ - 2లో

ఎస్సీ, బీసీలకే ప్రాధాన్యం

రెండు మూడు రోజుల్లో పీసీసీ అధ్యక్షుడి పేరు ఖరారు

దిల్లీ: పీసీసీ నూతన అధ్యక్షుడి నియామకం, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై కసరత్తును కొలిక్కి తెచ్చేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రయత్నిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర నాయకత్వం శుక్రవారం దిల్లీలో పార్టీ పెద్దలతో సమాలోచనలు జరిపింది. మధ్యాహ్నం ఇక్కడి ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీలతో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సుమారు గంటకుపైగా సమావేశమై చర్చించారు. ఉమ్మడి సమావేశంతోపాటు.. పార్టీ పెద్దలు నలుగురూ.. రాష్ట్ర నాయకులు ముగ్గురితో విడివిడిగా కూడా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నట్లు సమాచారం. విస్తృత చర్చలు జరిగినా తుది నిర్ణయానికి రాలేదని తెలిసింది. పీసీసీ అధ్యక్షుడిగా క్రియాశీలకంగా ఉండే వ్యక్తిని నియమించాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. అనంతరం రాత్రి మరోసారి కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో ఈ ముగ్గురు నాయకులు వేర్వేరుగా భేటీ అయ్యారు. పీసీసీ అధ్యక్ష పదవి నిర్ణయాన్ని బట్టి.. మంత్రివర్గ విస్తరణలో సామాజిక కూర్పు ఆధారపడి ఉంటుందని సమాచారం. రెండు మూడు రోజుల్లో పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, వెంటనే మంత్రి పదవులకు పేర్లు ఖరారు కావొచ్చని తెలుస్తోంది. జులై నెలలోనే ఈ పదవుల కసరత్తు జరిగినా.. ఆషాఢమాసం కారణంగా ఆగింది. రాష్ట్రంలో గత ఏడాది డిసెంబరు 7న కొలువు దీరిన మంత్రివర్గంలో 12 మందికే పదవులివ్వగా.. మరో ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉంది. ఆశావహుల నుంచి ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో సామాజికవర్గాల మధ్య సమతౌల్యం పాటిస్తూ ఒకేసారి పీసీసీ అధ్యక్ష నియామకం, మంత్రివర్గ విస్తరణ పూర్తిచేయాలని పార్టీ అధిష్ఠానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్ష పదవికి బీసీ సామాజికవర్గం - మిగతా 2వ పేజీలో



● 6 అడుగుల పరిధిలోనే కురిసిన వర్షం

క్లౌడ్ బరస్ట్ సంభవించింది.. ఇది నిజం.. హైదరాబాద్‌లోని మురాద్ నగర్ పోస్టాఫీసు లైన్‌లో క్లౌడ్ బరస్ట్ అయ్యి.. కేవలం 6అడుగుల పరిధిలోని భారీగా వర్షం కురిసింది. ఈ అనుకోని సంఘటనను కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో బాగా వైరల్ అవుతుంది. - వాయిస్ టుడే

నెలకు ₹300

ఇంటర్‌నెట్, కేబుల్‌టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సర్వీసులు

- టీఫైబర్‌కు రూ.1,779 కోట్ల వడ్డీలేని రుణం ఇవ్వండి
- స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటుకు ఆర్థిక సాయం చేయండి
- కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి వినతులు

2లో

● తిరుమలలో బంగారు బాబులు!

తిరుమల: మహారాష్ట్రకు చెందిన ఓ వ్యాపారవేత్త కుటుంబం శుక్రవారం భారీగా బంగారు నగలు ధరించి శ్రీవారి దర్శనానికి వచ్చింది. అంతేసి బంగారంతో ఉన్న వాళ్లని చూసి భక్తులు ఆశ్చర్యపోయారు. పుణెకి చెందిన సన్నీ ననవాగ్చోరీ, సంజయ్, ప్రీతిసోని దాదాపు 25 కిలోల ఆభరణాలు ధరించి శ్రీవారిని దర్శించుకున్నారు. పురుషులిద్దరూ 10 కిలోల చొప్పున, మహిళ 5 కిలోల బరువున్న నగలు ధరించారు. వారి రక్షణకు 15 మంది వ్యక్తిగత భద్రతా సిబ్బందిని వెంట తెచ్చుకున్నారు. భక్తులు వారితో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపారు. - వాయిస్ టుడే

సుందిల్ల బరాజ్ అదనపు గేట్లకు డిజైన్లు ఇవ్వలేదు

- సీఈ నల్లా వెంకటేశ్వర్లు ఇచ్చిన సాంకేతిక వివరాలే డిజైన్లకు ఆధారం
- సుందిల్ల బరాజ్ అదనపు గేట్లకు డిజైన్లు ఇవ్వలేదు
- ఇంజనీర్లే నిర్ణయం తీసుకున్నారు
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో సీడీవో రిటైర్డ్ ఫజల్

హైదరాబాద్: ప్రతిపాదిత నిర్మిత స్థలాన్ని(సైట్) సందర్శించకుండానే కాళేశ్వరం ప్రాజెక్టులోని సుందిల్ల బరాజ్ డిజైన్లు, డ్రాయింగ్స్‌ను నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్(సీడీవో) ఇంజినీర్లు రూపొందించారని ఆ విభాగం రిటైర్డ్ సూపరింటెండింగ్ ఇంజ నీర్ మహ్మద్ అబ్దుల్‌ఫజల్ వెల్లడించారు. కాళే శ్వరం ప్రాజెక్టు నాటి రామగుండం సీఈ నల్లా వెంకటేశ్వర్లు ఇచ్చిన సైట్‌కు సంబంధించిన సాంకేతిక సమాచారం(క్రాస్ సెక్షన్ల) ఆధారంగా డిజైన్లు, డ్రాయింగ్స్‌ను రూపొందించినట్టు తెలి పారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంపై విచారణలో భాగంగా జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ శుక్రవారం నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌కు ఆయన హాజరై వాంగ్మూ లం ఇచ్చారు. నాటి సీఈ నల్లా వెంకటేశ్వర్లు జారీ చేసిన సాంకేతిక అనుమతులు, హైపవర్ కమిటీ సిఫారసుల ప్రకారం సుందిల్ల బరాజ్ నిర్మాణం విషయంలో నిర్ణయాలు జరిగాయని తెలిపారు. వరంగల్ ఎన్ఐటీ నిపుణులు అందించిన జియో టెక్నికల్ స్టడీస్ నివేదిక ఆధారంగా షీట్ పైల్స్‌కు బదులుగా సికెంట్ పైల్స్‌తో - 2వ పేజీలో

కొత్త టేపుతో కొలుచుకోండి

హిమాయత్‌సాగర్ బఫర్ జోన్‌లో ఉన్నా, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నా కూల్చుకోండి

హైడ్రా అధికారినీ ఆదేశిస్తున్నానన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్: 'ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు నా ఇల్లు హిమాయత్ సాగర్ బఫర్ జోన్‌లో లేదు. నా మీద బురద జల్లాలని, నన్ను బూచిగా చూపి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నా ఇంటి వద్దకు ఎంత మందైనా, ఎప్పుడైనా వెళ్లవచ్చు.. కొలుచుకోవచ్చు. బఫర్ జోన్‌లో ఉన్నా, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నా కూల్చుకోవచ్చు. దిస్ ఈజ్ మై చాలెంజ్. పొంగులేటి చాలెంజ్. ప్రధాన ప్రతిపక్షానికి సవాల్ చేస్తున్నా.. కొలిచిన తర్వాత మీ తల ఎక్కడ పెట్టుకుంటారో మీరే నిర్ణయించుకోండి..' అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ కిసాన్ సెల్ వైస్ చైర్మన్ ఎం.కోదండరెడ్డిలతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు.

బురద జల్లే ప్రయత్నమే..: 'అవాకులు, చెవాకులు, అసందర్భ వాదనలతో పాటు మాజీ మంత్రులకు సంబంధించిన వ్యవస్థలు నామీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి. నేను ఒకటే చాలెంజ్ విసురుతున్నా. మున్సిపల్, ఇరిగేషన్ శాఖలకు చెందిన మాజీ మంత్రులు, వారికి డబ్బాలు కొట్టే సంస్థలు, వ్యవస్థలు, కొత్త టేపు కొనుక్కుని వెళ్లండి. నేను కూడా రాను. మా అధికారులొస్తారు. డేట్ ఎప్పుడో చెప్పండి. ఎన్ని ప్రొక్లెయినర్లు కావాలంటే అన్ని పెట్టుకుని - మిగతా 2వ పేజీలో

రుణమాఫీకి ప్రత్యేక యాప్..

ఇంకా 4.25 లక్షల కుటుంబాలను గుర్తించాల్సి ఉంది

వ్యవసాయాధికారులు ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు

రూ.2 లక్షలకు మించిన రుణాలూ త్వరలో మాఫీ

అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తాం

మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 23: పంట రుణాలు రూ.2లక్షల్లోపు బకాయిలున్న రైతుల్లో.. కుటుంబ నిర్ధారణ జరగని కుటుంబాలు 4,24,873 ఉన్నట్లుగా గుర్తించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వీరి వివరాలను సేకరించి ఒక ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. శుక్రవారం వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి, జాయింట్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్‌తో సచివాలయంలో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. రుణమాఫీకి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదుల సరళిని పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సాంకేతిక సమస్యలను పరిష్కరించుకుంటూ పెండింగ్‌లో ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఖాతాదారుల సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా ఒక కొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు, అందులో వివరాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయాధికారులు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లడంతోపాటు రైతువేదికల వద్ద, వ్యవసాయశాఖ కార్యాలయాల్లోనూ అందుబాటులో ఉండి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారని తెలిపారు. అదే క్రమంలో ఆధార్ వివరాలు తప్పుగా నమోదైన 1,24,545 ఖాతాల్లో.. ఇప్పటికే 41,322 ఖాతాలను సరిచేసినట్లు - మిగతా 2వ పేజీలో

సమాధానం చెప్పలేని దద్దమ్మ నువ్వు

- చేతకాని సన్నాసి సీఎం రేవంత్
- ఎక్కడా చారాణా రుణమాఫీ కాలేదు
- రుణమాఫీపై ఏ ఊరికి వెళ్లి అడుగుదామో చెప్పు..
- సీఎం రేవంత్‌పై ధ్వజమెత్తిన కేటీఆర్

హైదరాబాద్: 'రాష్ట్రంలో ఎక్కడా చారాణా రుణమాఫీ కాలేదు. ఆ తప్పు.. ఈ చేతకాని సన్నాసి సీఎం రేవంత్‌రెడ్డిది. రేవంత్‌రెడ్డీ నీ భాషలోనే చెబుతున్నా.. నువ్వు మగాడివైతే..బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులను అడ్డం పెట్టుకొని కాదు.. పోలీసు సెక్యూరిటీ లేకుండా ఊళ్లలోకి రా..నువ్వు ఏ ఊరికి పోదామో చెప్పు. అక్కడికి వెళ్లి రుణమాఫీ అయ్యిందా అనే విషయాన్ని అడుగుదాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. కాంగ్రెస్ వారు ఊళ్లలోకి వస్తే తరిమికొట్టాలన్న ఆలోచనతో రైతులు ఉన్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అయితే రుణమాఫీ విషయంలో పోలీసులు,

వ్యవసాయ అధికారులను తప్పు పట్టాల్సిన పనిలేదని, ఆ తప్పు సీఎం రేవంత్‌దే అన్నారు. తిరుమలగిరిలో బీఆర్ఎస్ ధర్నా - మిగతా 2వ పేజీలో

పదేళ్ల తర్వాత స్వేచ్ఛగా మాట్లాడుతున్నా

తొమ్మిదేళ్ల పాటు అండాసెల్‌లో ఏకాకిగా ఉన్నా..

ఉత్తరాది జైళ్లలో విచ్చలవిడిగా కులవ్యవస్థ

భవిష్యత్తులోనూ హక్కుల కార్యకర్తగా కొనసాగుతా

మీట్ ది ప్రెస్‌లో ప్రొఫెసర్ సాయిబాబా

హైదరాబాద్: పదేళ్ల తర్వాత తాను స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నానని ప్రొఫెసర్ సాయిబాబా అన్నారు. ఆపరేషన్ గ్రీన్‌హంట్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకే తనను జైలుపాలు చేశారని విమర్శించారు. ఎంత నిర్బంధానికి గురిచేసినా పోరాటాన్ని ఆపేది లేదని.. భవిష్యత్తులోనూ హక్కుల కార్యకర్తగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. నాగ్‌పుర్ జైలు నుంచి విడుదలైన అయిదు నెలల తర్వాత తొలిసారిగా ఆయన తన అనుభవాలను మీడియాతో - మిగతా 2వ పేజీలో

శ్వేతపత్రం విడుదల చేయాలి

నిర్మల్‌లో మహేశ్వర్‌రెడ్డి నేత ఏలేటి డిమాండ్

నిర్మల్ చైన్‌గేట్: రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివ రకు ఎంతమందికి రు ణమాఫీ చేసిందో శ్వేత పత్రం విడుదల చే యాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వ ర్‌రెడ్డి డిమాండ్ చేశా రు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరి పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇప్పటి వరకు సగం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెపుతుంటే, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందని ఒట్లు వేస్తూ దేవుళ్లను కూడా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ నెలాఖరులోపు రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు, కోతలు లేకుండా తక్షణమే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ డిమాండ్ చేశారు. రైతు దీక్షలో ఆయన మాట్లాడుతూ, అందరి రుణాలు మాఫీ అయ్యేవరకు రైతుల పక్షాన పోరాడతామన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతోమంది రైతులు రుణమాఫీకి దూరమయ్యా రన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావు పటేల్ పాల్గొన్నారు.

రుణమాఫీకి ప్రత్యేక యాప్..

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఇక వివిధ బ్యాం కుల్లోని రైతుల ఖాతాల్లో ఇప్పటికే జమ చేసిన సొమ్మును.. తిరిగి రైతలకు కొత్తగా అప్పు రూపంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెన్యువల్ చేసిన రైతు ఖాతాల సొమ్ము ను తిరిగి చెల్లించేలా, రుణమాఫీ అయిన ఖాతాలకు సంబం ధించి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసేలా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

రైతులకు తిరిగి రూ.10 వేల కోట్ల చెల్లింపు..

ప్రభుత్వం ఆగస్టు 15 లోపు జమ చేసిన రూ.18 వేల కోట్లలో.. తిరిగి రూ.10,400 కోట్లను రైతులకు రుణాల రూపంలో బ్యాంకులు చెల్లించాయని మంత్రి తుమ్మల తెలిపారు. మిగిలిన ఖాతాదారులకు కూడా కొత్త రుణాలు వెంటనే మంజూరు చేయాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, బ్యాంకు అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. ఇక రూ.2 లక్షలకు మించి ఉన్న రుణాలను కూడా త్వరలో దశల వారీగా మాఫీ చేస్తామని ప్రకటించారు. సాంకేతిక కారణాలతో నిలిచిన ఖాతాలు, కుటుంబ నిర్ధారణ జరగని రైతులు.. తమ దగ్గరలోని వ్యవసాయశాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఒకవేళ రైతు కుటుంబాలకు సంబంధించి కుటుంబ నిర్ధారణ చేసే సమయంలో బ్యాంకర్లు ఏవైనా తప్పులు చేస్తే.. వాటిని సరిచేయాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

నేడు మహిళా కమిషన్ ముందుకు కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ ముందు హాజరు కానున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనకు మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఉదయం 11 గంటలకు ఆయన మహిళా కమిషన్ కార్యాలయానికి వెళ్లనున్నారు. ఈ నెల 15న తెలంగాణ భవన్‌లో జరిగిన స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్, ఉచిత బస్సు ప్రయాణంపై మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఈ నెల 16న కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొల్లాపూర్, షాద్‌నగర్‌తో పాటు రాష్ట్రంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాల వివరాలను కూడా మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు అందజేస్తానని ప్రకటించారు.

కొత్త టేపుతో కొలుచుకోండి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు రెడీగా ఉంటారు నా ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నా, బఫర్‌జోన్‌లో ఉన్నా, ఒక్క ఇటుక పెళ్ల ఉన్నా వెంటనే పడగొట్టండి. నా ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంటే ఇల్లు మొత్తం పడగొట్టండి. ఈ వేదిక మీద నుంచి హైడ్రా అధికారి రంగనాథ్‌ను కూడా ఆదేశిస్తున్నా..' అని మంత్రి అన్నారు.

మళ్లీ చెబుతున్నా..మీకా చాన్స్ ఇవ్వను: 'బీఆర్ఎస్ నేతల్లాగా నేను ఒకటికి వంద అబద్ధాలు చెప్పను. వాస్తవానికి నేనుండే ఇల్లు నా పేరు మీద లేదు. నా కొడుకు పేరు మీద ఉంది. అయినా ఆ ఇల్లు నాది కాదని చెప్పను. లీజుకు తీసుకున్నానని మీలాగా సొల్లు కబుర్లు చెప్పను. నేను అందరు అన్నట్టు దాంట్లో దూకు.. దీంట్లో దూకు అనను. ఇది పొంగులేటి చాలెంజ్. గతంలో ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల గురించి చెప్పా. మళ్లీ ఈరోజు చెపుతున్నా. ఈ రోజు కాదు.. ఏ రోజైనా, నీతో, నీ బావతో, ఆయన మామతో చెప్పించుకునే చాన్స్ ఈ పొంగులేటి ఎప్పుడూ ఇవ్వడు. ఇవ్వబోడు. ప్రతిపక్షానికి దమ్ముంటే నా సవాల్‌ను స్వీకరించాలి.' అని అన్నారు.

లారీ డ్రైవర్..నెలకు రూ.10లక్షలు

(మొదటి పేజీ తరువాయి)

చెబుతూ ఫోన్లో రికార్డు చేశాడు. నాన్న మాటతీరులో ఏదో మ్యాజిక్ ఉందని పసిగట్టిన రాజేశ్ కొడుకు దాన్ని యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాడు. జనానికి తెగ నచ్చేసింది. ఈసారి వండేటప్పుడు వీడియో తీసి ఆన్‌లైన్‌లో పెడితే మరీమరీ నచ్చిందన్నారు. దాంతో లారీ క్యాబిన్‌నే కిచెన్‌గా మార్చేశాడు. నోరూరించే వంటలు చేస్తూనే మాటల మసాలాలు దట్టించేవాడు. చేపల పులుసు, గరమ్‌గరమ్ పకోడా, రాఖీ పండగ పాయసం.. ఇలా ప్రతీ వంటనీ ఘుమఘుమలాడించేవాడు. ఇంతేనా.. ట్రక్ వెళ్లిన చోట వింతలు, విశేషాలు, రోడ్డు పక్కన ప్రమాదాలు, అభిమానులతో మీటప్‌లు.. అన్నింటినీ ముడిసరుకుగా మార్చేశాడు. మాటలు నాటుగా ఉన్నా.. ఏక్‌దమ్ కడక్ చాయ్‌లా నోరూరించేవి కావడంతో.. రాజేశ్ ఒక్క వీడియో వదలగానే సాంతం వదలకుండా చూసే అభిమానులు లక్షల్లో తయారయ్యారు. ఇందులో మాస్‌మహారాజాలే కాదు.. క్లాసు పీపుల్సూ ఉన్నారు. ఇవన్నీ 'ఆర్ రాజేశ్ వ్లాగ్స్' పేరుతో పాపులర్ అయ్యాయి. ఒక్కో వీడియోకి కనీసం లక్షన్నర వ్యూస్ అయినా పడిపోతుంటాయి. సంపాదనేమో నెలకి రూ.5లక్షల నుంచి రూ.10లక్షలైనా గిట్టుబాటు అవుతోందట. ఇలా పోగు చేసిన సొమ్ముతో ఇంద్రభవనం లాంటి ఓ ఇంటినీ నిర్మించుకున్నాడు రాజేశ్. ఈ సంగతులన్నీ రాజేశ్ ఓ పాడ్‌కాస్ట్ షోలో ఈమధ్యే బయట పెట్టాడు. అలా అతడి లారీ చక్రం తిరుగుతున్నకొద్దీ జాతకచక్రం మారిపోతూనే ఉంది!

నెలకు రూ.300 ఇంటర్‌నెట్, కేబుల్‌టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సర్వీసులు

దిల్లీ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం దిల్లీలో బిజీబిజీగా గడిపారు. పార్టీ వ్యవహారాలపై అధిష్ఠాన పెద్దలను, రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలపై ఇద్దరు కేంద్ర మంత్రులను కలిశారు. రాష్ట్రంలో ఫైబర్‌నెట్ విస్తరణ, క్రీడా మౌలికవసతుల అభివృద్ధిపై కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, మన్‌సుఖ్ మాండవీయలతో సమావేశమయ్యారు.

93 లక్షల ఇళ్లకు ఇంటర్‌నెట్ సౌకర్యం..

తెలంగాణలో నెలకు రూ.300కే ఇంటర్‌నెట్, కేబుల్‌టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సర్వీసులు అందించడానికి టీ-ఫైబర్ నెట్‌వర్క్ నిర్మాణానికి అవసరమైన రూ.1,779 కోట్లను 20 ఏళ్ల కాలానికి వడ్డీలేని రుణంగా అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తిచేశారు. ఆయన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలిసి శుక్రవారం దిల్లీలో కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. "రాష్ట్ర ప్రధాన కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలు, అక్కడి నుంచి మండల కేంద్రాలు, గ్రామపంచాయతీ కేంద్రాలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఆప్టికల్ ఫైబర్‌నెట్ సేవలు అందించే వ్యవస్థకు రూపకల్పన చేశాం. ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకెళ్లడంతోపాటు, నెలకు రూ.300కే 63 లక్షల గ్రామీణ, 30 లక్షల పట్టణ ప్రాంత కుటుంబాలకు ఇంటర్‌నెట్, కేబుల్‌టీవీ, ఈ-విద్యాసేవలు అందించడమే దీని ప్రధాన

ఉద్దేశం. 'భారత్‌నెట్ ఉద్యమి' కింద ఇస్తున్న ప్రోత్సాహకాలను టీఫైబర్‌కూ విస్తరించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ ఫైబర్‌నెట్‌ను విస్తరించడానికి యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ (యూఎస్ఓఎఫ్) కింద బీఎస్ఎన్ఎల్ ద్వారా 'భారత్ నెట్ ఉద్యమి'ని అమలుచేస్తున్నారు. అదే పనిని టీ-ఫైబర్ చేస్తున్నందున కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను దీనికి విస్తరిస్తే రాష్ట్రంలో ఇంటింటికీ ఫైబర్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లే కార్యక్రమం వేగవంతమవుతుంది. టి-ఫైబర్ విధానానికి రాష్ట్రం రూ.1,779 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనికోసం వివిధ ఆర్థిక సంస్థల నుంచి ఇప్పటికే రూ.530 కోట్ల రుణం తీసుకొంది. ఈ నేపథ్యంలో యూఎస్ఓఎఫ్ కింద 20 ఏళ్ల దీర్ఘకాలానికి రూ.1,779 కోట్ల వడ్డీలేని రుణం ఇవ్వాలని కోరుతున్నాం. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికభారం తగ్గుతుంది" అని కేంద్ర మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఖేలో ఇండియా యువ క్రీడల నిర్వహణకు అవకాశం ఇవ్వాలి

తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలనుకుంటున్నామని, అందుకు కేంద్రం ఆర్థిక సాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరారు. దీంతోపాటు జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్‌బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంల ఆధునికీకరణ డీపీఆర్‌లకు ఆమోదం తెలపాలని విన్నవించారు. ఆయన శుక్రవారం సాయంత్రం ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులతో కలిసి కేంద్ర మంత్రికి ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. "2002లో జాతీయ క్రీడలు, 2003లో ఆఫ్రో ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలిటరీ క్రీడలు నిర్వహించిన చరిత్ర హైదరాబాద్‌కు ఉంది. భవిష్యత్తులో భారత్‌లో ఒలింపిక్స్, ఆసియా, కామన్‌వెల్త్ క్రీడలు నిర్వహించినప్పుడు తెలంగాణకు అవకాశం కల్పించాలి. వచ్చే ఏడాది జనవరిలో చేపట్టే ఖేలో ఇండియా యువ క్రీడల నిర్వహణకు హైదరాబాద్‌కు అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో క్రీడావసతుల అభివృద్ధికి ఖేలో ఇండియా పథకం కింద ఇచ్చే నిధులను పెంచాలి" అని వినతిపత్రంలో కోరారు.

ఎస్సీ, బీసీలకే ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ప్రస్తుత వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్, ఎస్సీ సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎస్టీల నుంచి ఎంపీ పోరిక బలరాం నాయక్‌ల పేర్లను రాష్ట్ర నాయకులు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. వీరిలో మహేశ్‌గౌడ్, లక్ష్మణ్‌కుమార్, బలరాం నాయక్‌లలో ఒకరికి మెరుగైన అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆరు మంత్రి పదవుల్లో ప్రస్తుతం నాలుగు భర్తీ చేసి.. మిగిలిన రెండూ అలాగే ఉంచాలన్న ప్రాథమిక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. ఈ నాలుగు పదవులకు బోధన్, మంచిర్యాల, మక్తల్, ఇబ్రహీంపట్నం, ఆలేరు ఎమ్మెల్యేలు పి.సుదర్శన్‌రెడ్డి, కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, వాకిటి శ్రీహరి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యల పేర్లు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు పార్టీలో చేర్చుకునే సమయంలో.. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు హామీ ఇచ్చారంటూ వారి పేర్లూ ప్రచారంలో ఉన్నాయి. విస్తరణలో ఎస్సీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వొచ్చని తెలుస్తోంది. ఓబీసీల్లో బలమైన సామాజికవర్గంగా గుర్తింపు పొందిన ముదిరాజ్‌ల నుంచి వాకిటి శ్రీహరికి కచ్చితంగా చోటు లభిస్తుందని అంటున్నారు. బీసీల్లో మరో బలమైన యాదవ సామాజికవర్గానికి, ఎస్టీల నుంచి లంబాడాల్లో ఒకరికి, ఎస్సీల నుంచి మరొకరికి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

పదేళ్ల తర్వాత స్వేచ్ఛగా మాట్లాడుతున్నా

(మొదటి పేజీ తరువాయి)

పంచుకున్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం టీయూడబ్ల్యూజే నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో ప్రొ.హరగోపాల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. '1947 నుంచి ఇప్పటివరకు మైనింగ్ ప్రాంతాల్లోని 2 కోట్ల మంది ఆదివాసీలు నిరాశ్రయులైతే.. వారికి పునరావాసం ఎక్కడ కల్పించారో లెక్కలు లేవు. ఆదివాసీలను కాపాడాలనే ఉద్దేశంతో ఫోరం ఎగెనెస్ట్ వార్ ఆన్ పీపుల్ సంస్థను ఏర్పాటు చేసి పోరాడాం. నక్సలైట్లు లేని ప్రాంతాలైన మధ్యప్రదేశ్, గుజరాత్‌ల్లోని కొండప్రాంతాల్లోనూ గిరిజనుల కోసం ఉద్యమించాం. ఆక్సిజన్ లంగ్స్ లాంటి అక్కడి కొండల్లో మైనింగ్ మొదలు పెడితే దేశపౌరులు ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. దానికి వ్యతిరేకంగా పోరాడినందుకే నన్ను జైల్లో నిర్బంధించారు' అని పేర్కొన్నారు.

అమ్మ చనిపోయినా పెరోల్ ఇవ్వలేదు

'ఉత్తరాది జైళ్లలో కులవ్యవస్థ విచ్చలవిడిగా కనిపిస్తోంది. కులాన్ని బట్టి పని ఇవ్వాలని జైలు మాన్యువల్‌లో బహిరంగంగా రాసి ఉంది. మనుషులు బతకలేని విధంగా జైళ్లున్నాయి. చిత్రహింసలు సరేసరి. నరేశ్ గోయల్, సంజయ్ రావత్, అనిల్ దేశ్‌ముఖ్ లాంటి ప్రముఖులూ జైల్లో ఇబ్బందులపాలయ్యారు. నా తరఫున వాదించిన లాయర్ సురేంద్ర పైనా కేసు పెట్టి జైలుకు పంపారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న మా అమ్మను కలుసుకునేందుకు పెరోల్ ఇవ్వాలని అడిగితే తిరస్కరించారు. కొవిడ్‌లో అమ్మ చనిపోయినా పెరోల్ ఇవ్వలేదు. లాక్‌డౌన్ తర్వాత బెయిల్ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే 8 నెలలపాటు వాయిదాలు వేశారు. జైలులో పదేళ్లపాటు నాకు వైద్యసహాయం అందకపోవడంతో నరాలు, కండరాలు చికిత్స చేయలేని స్థితికి చేరుకున్నాయని వైద్యులు చెప్పారు.

మహారాష్ట్ర పోలీసులు చిత్రహింసలు పెట్టారు

దిల్లీలో నన్ను అరెస్టు చేశాక మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలోని అహెరీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ వీల్‌ఛెయిర్ నుంచి నన్ను లాగేసి చిత్రహింసలు పెట్టారు. విచారణాధికారితోపాటు గడ్చిరోలి స్పెషల్ ఆపరేషన్స్ ఎస్పీ స్వయంగా స్టేషన్‌కు వచ్చి నన్ను బెదిరించారు. బాత్‌రూంకు వెళ్లలేని, తినలేని, ములాఖత్‌లు లేని పరిస్థితిని కల్పించారు. సాధారణంగా అండాసెల్(ఖైదీని పూర్తి ఒంటరిగా ఉంచే గది)లో ఎవరైనా ఒకటి రెండేళ్ల కన్నా ఎక్కువకాలం ఉంటే ఒంటరితనంతో మానసికస్థితిని కోల్పోతారు. నన్ను తొమ్మిదేళ్లు అందులో ఉంచినా మనోధైర్యం కోల్పోలేదు. నిర్బంధాలతో పోరాటాలను తాత్కాలికంగా ఆపగలరేమో కానీ శాశ్వతంగా కాదని గుర్తుంచుకోవాలి. న్యాయవ్యవస్థపై ఉండే భరోసా కూడా సన్నగిల్లుతోంది' అన్నారు.

మావోయిస్టు ఉద్యమంపై ప్రజలే నిర్ణేతలు

ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టు ఉద్యమం అవసరమా అనే ప్రశ్నకు.. దానికి ప్రజలే సమాధానం చెప్పాలని ప్రొ.సాయిబాబా బదులిచ్చారు. ఇన్‌ఫార్మర్ నెపంతో సొంత కమాండర్ రాధను మావోయిస్టులు చంపడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నకు పూర్వాపరాలు తెలియకుండా మాట్లాడలేనన్నారు. తాము మావోయిస్టుల తరఫున కాకుండా ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతున్నామన్నారు. ప్రభుత్వం అనుకుంటున్న మైనింగ్ అభివృద్ధిని ఆదివాసీలు కోరుకోవడం లేదన్నారు.

సమాధానం చెప్పలేని దద్దమ్మ నువ్వు

(మొదటి పేజీ తరువాయి)

శిబిరంపై జరిగిన దాడి, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణుల దాడులు, పోలీసు నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు శుక్రవారం డీజీపీ జితేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఇతర నాయకులతో కలిసి డీజీపీకి వినతిపత్రం ఇచ్చారు. రుణమాఫీ జరిగిన తీరుపై ముఖ్యమంత్రి సొంత ఊరు కొండారెడ్డిపల్లికి పోయిన ఇద్దరూ మహిళా జర్నలిస్టులపైన, ఇతర జర్నలిస్టులపైన దాడి చేసిన తీరుపై కూడా ఫిర్యాదు చేశారు. అనంతరం డీజీపీ కార్యాలయ ఆవరణలో కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలు మీడియాతో మాట్లాడారు. తుంగతుర్తిలో ప్రజాస్వామ్యపద్ధతిలో శాంతియుతంగా చేస్తున్న రైతు నిరసన దీక్షపై కాంగ్రెస్ గుండాలు ఆకస్మికంగా రాళ్లు, సుతిలి బాంబులతో దాడి చేశారని కేటీఆర్ ఆరోపించారు. 'మా వారు తిరగబడి ఉంటే కాంగ్రెస్ నాయకులు ఒక్కరు కూడా మిగలరు. కానీ శాంతియుతంగా నిరసన తెలపాలనే మేం ప్రతిఘటనకు పాల్పడలేదు' అన్నారు. రుణమాఫీపై ప్రజల్లోకి పోయి సమాధానం చెప్పలేని దద్దమ్మ రేవంత్‌రెడ్డిఅని, క్షేత్రంలో తిరగాల్సిన సీఎం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో దాడికి గురైన మహిళా జర్నలిస్టులకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం ఒక పార్టీకి శాశ్వతం కాదని, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించొద్దని కేటీఆర్ సూచించారు. తిరుమలగిరి ఘటనలో దాడి చేసిన వారిపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. డీజీపీని కలిసినవారిలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్, ఆర్.రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, ఎన్.భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్, సోముల

భగవత్ తదితరులు పాల్గొన్నారు.

వాళ్లవి ముందు కూల్చండి

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న అన్ని నిర్మాణాలను కూల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పొంగులేటి, వివేక్, కేవీపీ, మధుయాష్కీ వంటి నేతల భవనాలను కూల్చేసి.. ఆ తర్వాత సామాన్యుల భవనాలను కూల్చేయండి అని పేర్కొన్నారు.

'చలో ఢిల్లీ కాదు..చలో పల్లె' చేపట్టాలి

రుణమాఫీ జరగక లక్షలాది మంది రైతులు రగిలిపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ఢిల్లీ యాత్రలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సీఎం రేవంత్ 'చలో ఢిల్లీ'కి బదులుగా 'చలో పల్లె' చేపట్టాలని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో పేర్కొన్నారు. డెంగీ మరణాలు, పెరుగుతున్న నేరాలు, రైతుల ఆందోళనలు రాష్ట్రంలో పాలన గాడి తప్పడాన్ని సూచిస్తున్నాయన్నారు. విపత్కర పరిస్థితుల్లో సీఎం, మంత్రులు పార్టీ అధిష్ఠానం ఆశీస్సుల కోసం పాకులాడకుండా ప్రజల నడుమకు వెళ్లాలని సూచించారు. లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఏదో ఒక రోజు సీఎం కుర్చీ లాగేస్తుందని కేటీఆర్ హెచ్చరించారు.

ఇక 'వేగం'గా ప్రగతి పరుగు

అభివృద్ధి ప్రాజెక్టుల కోసం 'స్పీడ్' వ్యవస్థ

19 ప్రాజెక్టులపై దృష్టి.. సీఎం చొరవతో శ్రీకారం

హైదరాబాద్: రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. 'స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ (స్పీడ్)' పేరుతో ప్రత్యేక వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు 'స్పీడ్' రూపుదిద్దుకుంటోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 19 ప్రాజెక్టులు, పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా సమీక్షిస్తారు. సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమావేశమవుతారు. ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్థంగా పూర్తిచేయాలని సీఎం నిర్ణయించారు. 'స్పీడ్' నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా పనులు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.

'స్పీడ్'లోని 19 ప్రాజెక్టులు ఇవే..

- మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్
- శాటిలైట్ పట్టణాల అభివృద్ధి
- మెట్రో రైలు విస్తరణ
- జీహెచ్ఎంసీ పునర్‌వ్యవస్థీకరణ
- రీజినల్ రింగ్ రోడ్
- హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్లు
- రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు
- దిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం
- మహిళాశక్తి పథకం అమలు
- జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం
- రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల అభివృద్ధి
- ఐటీఐల్లో ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలు
- ఉస్మానియా హాస్పిటల్ కొత్త భవనం
- కొత్తగా 15 నర్సింగ్, 28 పారా మెడికల్ కాలేజీలు
- ఆరోగ్య పర్యాటకం ప్రమోషన్
- ప్రకృతి పర్యాటక ప్రాజెక్టులు
- ఆలయ పర్యాటక ప్రాజెక్టులు
- మాదకద్రవ్య నిరోధక వ్యూహం అమలు

సుందిళ్ల బరాజ్ అదనపు గేట్లకు డిజైన్లు ఇవ్వలేదు

సుందిళ్ల బరాజ్ నిర్మించడానికి వీలు కల్పిస్తూ డిజైన్లలో మార్పులు చేశామన్నారు. బరాజ్‌కు అదనపు గేట్లు పెట్టాలని ఎవరు నిర్ణయం తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించగా, 58 గేట్లు, మరో 10 స్లూయిస్ల(పూడిక తొలగింపు గేట్లు)తో బరాజ్ నిర్మించడానికి మాత్రమే డ్రాయింగ్స్, డిజైన్లు ఇచ్చామని బదులిచ్చారు. అదనపు గేట్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనగానీ, దానికి డిజైన్లు సిద్ధం చేయాలని కోరుతూ ఫైల్ గానీ తన వద్దకు రాలేదన్నారు. అదనపు గేట్ల ఏర్పాటు విషయంలో క్షేత్రస్థాయి అధికారులు నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేశారు. 2డీ మోడల్ స్టడీస్ ఆధారంగానే సుందిళ్ల బరాజ్ డిజైన్లు రూపొందించామన్నారు. తమకు బరాజ్ నిర్మాణంతో సంబంధం లేదని చెప్పారు.

హరిరామ్ ఇచ్చిన లేఖను అందజేసిన నరేందర్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల హైడ్రాలజీ, ఇన్వెస్టిగేషన్స్ పనులకు తానే బాధ్యుడిని అని ధ్రువీకరిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు నాటి సీఈ హరిరామ్(ప్రస్తుతం గజ్వేల్ ఈఎన్‌సీ) ఇచ్చిన లేఖను సీడీవో రిటైర్డ్ ఈఎన్‌సీ నరేందర్‌రెడ్డి శుక్రవారం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందజేశారు. బరాజ్‌ల డిజైన్లు, డ్రాయింగ్స్‌ను కేంద్ర జలసంఘానికి పంపడానికి ముందు చెక్ లిస్ట్‌పై సంతకం చేయడానికి తాను నిరా

మున్నూరు కాపు సంఘము అపెక్స్ కౌన్సిల్ గౌరవ చైర్మన్‌గా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

జూబ్లీహిల్స్ (వాయిస్ టుడే) : రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపులు సంఘాటితం కావాలని మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మంత్రి బండి సంజయ్‌ను కలిసిన అపెక్స్ కౌన్సిల్ సభ్యులు. ఒక కులం ఒకే సంఘం నినాదంతో మున్నూరు కాపులను ఐక్య పరిచే దిశలో పనిచేస్తున్న అపెక్స్ కౌన్సిల్ సభ్యులను బండి బండి సంజయ్ అభినందించారు. అపెక్స్ కౌన్సిల్ సభ్యులు అపెక్స్ కౌన్సిల్‌కు గౌరవ చైర్మన్‌గా ఉండ వలిసిందిగా కోరగా వారు ఒప్పుకున్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ మున్నూరు కాపులు చాల క్రమ శిక్షణ కలవారని కష్ట జీవులు అని మాట ఇస్తే కట్టుబడి ఉంటారని అన్నారు. పార్టీలకు అతీతంగా సంఘము నడపాలని సంఘాలు సామాన్య మున్నూరు కాపులకు అండగా ఉండాలి అని అన్నారు. సంజయ్‌ని కలిసిన వారిలో అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తమ రావు, అపెక్స్ కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యులు సి విఠల్, రౌతు కనకయ్య, మీసాల చంద్రయ్య, సభ్యులు బుక్క వేణు గోపాల్, తుడి ప్రవీణ్, తూము రాజ్ కుమార్, ఆకుల రజిత్, మంగళరపు లక్ష్మణ్, కొత్త లక్ష్మణ్ పటేల్ , చందు జనార్దన్, మామిళ్ళ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మని కొండా వెంకటేశ్వర్లు, పెన్ గ్రూప్ కోఆర్డినేటర్ పి యల్ ఎన్ పటేల్, మణికొండ రమేష్, కొండూరి వినోద్, లాయర్ ఊస రాఘు తదితరులు కలిశారు.

జనాభా ప్రతిపాదికన బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

విద్యానగర్ ఆగస్టు 23 (వాయిస్ టూడే) సుప్రీంకోర్టు తీర్పు, బీసీ కమిషన్, వెనుకబాటుతనం (ట్రిబుల్ టెస్ట్) వంటి అంశాలతో సంబంధం లేకుండా జనాభా ప్రతిపాదికన బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50% రిజర్వేషన్లు దాట వద్దనే నిబంధన ఉన్నప్పుడు 10 శాతం ఈబీసీ కోటను ఎందుకు అమలులోకి తీసుకువచ్చారని ప్రశ్నించారు. విద్యానగర్ లోని బీసీ భవన్ లో బీసీ రిజర్వేషన్ అమలు అంశంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా ప్రతిపాదికన బీసీ రిజర్వేషన్లు కులగణన ప్రభుత్వం చేయకుండా ట్రిబుల్ టెస్ట్ అంశాన్ని సాకుగా చూపి బీసీలను మరోసారి మోసం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈనెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో జరిగే బీసీ అడ్వకేట్ల జిల్లా సదస్సులో బీసీ రిజర్వేషన్ల అమలు, కులగణన అంశాలపై ప్రధానంగా చర్చిస్తారని తదుపరి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు జరపాలని లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సి రాజ్ కుమార్, నందగోపాల్, సతీష్, మహేష్ కుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో పోలీస్ ట్రైనింగ్ కాలేజ్: సీపీ

ఇబ్రహీంపట్నం: ఆగస్టు23 (వాయిస్ టుడే) హైదరాబాద్ సిటీ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ తరహాలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో కూడా ఒక అత్యాధునిక పోలీస్ ట్రైనింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని సీపీ సుధీర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ కళాశాల ఏర్పాటుకు అనువైన ప్రదేశం కోసం ఇబ్రహీంపట్నం పరిధిలోని నాగన్పల్లి గ్రామంలో ఓ స్థలాన్ని సీపీ ఈరోజు పరిశీలించారు. ఈ ప్రదేశం ట్రైనింగ్ సెంటరుకు అనుకూలంగా ఉంటుందని డిసిపి ఏసిపిలతో చర్చించినట్లు సమాచారం.

సీఎంను కలిసిన జీనోమ్ ఫౌండేషన్ సైంటిస్టులు

సికింద్రాబాద్, ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): అరుదైన వ్యాధులపై సాధారణ ప్రజల గుర్తింపు నివారణ అవకాశం సరసమైన పరిష్కారాల కోసం జీనోమ్ ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ ఎండి డాక్టర్ కే పి సి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఫౌండేషన్ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి జీనోమ్ ఫౌండేషన్ సైంటిస్టులు డాక్టర్లు చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి లో ఫౌండేషన్ కు 4.13 ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. నగరంలో వినూత్న ఆరోగ్య సంరక్షణ కేంద్రం జెనోమిక్ వెల్నెస్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్ ఏర్పాటు తోపాటు అత్యధిక సౌకర్యాలు మౌలిక సదుపాయలతో మేడిపల్లిలో నిర్మించనున్న కొత్త భవనాన్ని శంకుస్థాపన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించామన్నారు. వారు సానుకూలంగా గొప్ప ఉత్సాహంతో అక్టోబర్ 9న శంకుస్థాపన చేయడానికి అంగీకరించారని ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వివిధ వ్యాధులను సమగ్ర ఔషధం కోసం నాన్ ఇన్వసివ్ రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణకు కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రోగులకు వారి కుటుంబాలకు ఉచిత జన్యు సలహాలు సేవలు ప్రత్యమ్మయ చికిత్స రోగ నిర్ధారణ సేవలను లాభ పేక్ష లేకుండా అందిస్తుందని తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ప్రముఖ డాక్టర్ సైంటిస్టులు డాక్టర్ బి సోమరాజు, డాక్టర్ డి ప్రసాదరావు, ప్రొఫెసర్ పి రెడ్డిన్న, డాక్టర్ కోసరాజు ఆర్ రావు, డాక్టర్ కార్తీక్ తదితరులు ఉన్నారు.

డిప్యూటీ మేయర్ దంపతుల్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏ.ఇ. వేణు

సికింద్రాబాద్, ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గం లోని తార్నాక డివిజన్ కు నూతన అసిస్టెంట్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వేణు శుక్రవారం రోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టి టి యు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి లను తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు, వారి పని తీరుతో డివిజన్ లో మరింత అభివృధి జరిగేలా చూడాలని, డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు.

అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రం

ఇబ్రహీంపట్నం కేంద్రంగా పలు కంపెనీలు

జీరో పొల్యూషన్ కంపెనీలను స్వాగతిస్తాం: ఎమ్మెల్యే

జిల్లాలో ఫోర్త్ సిటీ, ఫాక్స్ కాన్, కేమ్స్ ఎలక్ట్రాన్స్ కంపెనీలు-మంత్రి

రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: ఆగస్టు23 (వాయిస్ టుడే) శుక్రవారం కొంగరకలాన్ నందు ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్, హైదరాబాద్‌లో తన అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాన్ని రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం శాసన సభ సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో 7 రాష్ట్రాలలో 10 పట్టణాలలో కేన్స్ టెక్నాలజీ సంస్థ విస్తరించి ఉందని, ఇప్పుడు తెలంగాణలో ఏర్పాటు చేయడం శుభసూచకమని, 2018 కోట్ల పెట్టుబడితో హై-ప్రెసిషన్ ఎలక్ట్రానిక్ అసెంబ్లీ,3%ణ% ఆప్టికల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్ అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు, లీడ్-ఫ్రీ/%ూనూ%-కంప్లైంట్ ప్రాసెస్‌లతో సహా తాజా తయారీ సాంకేతికతలను సౌకర్యం కలిగి ఉంటుదని అన్నారు. ఈ ఎలక్ట్రానిక్ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతములోని రెండు వేల మంది యువతి యువకులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంతము చాలా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడి యువతకు ఉపాధి అవకాశములో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని యాజమాన్యాని కోరారు. ఇటీవలే ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయుటకు పనులు ప్రారంభించిందని, దీనితో 4వ పట్టణంగా ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, త్వరలో హైదరాబాదుకు మరొక తలమణికంగా రీజనల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

స్థానిక శాసన సభ సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్ సంస్థను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఇక్కడి వారి అదృష్టమని అన్నారు. ఇలాంటి కాలుష్యం లేని సంస్థలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, కేన్స్ టెక్నాలజీ సంస్థ ఛైర్మన్ సబిత రమేష్, ఎండి రమేష్ కణ్ణన్, సీఈఓ రఘు పాణికర్, రాష్ట్ర మౌలిక, పారిశ్రామిక కల్పన సంస్థ వైస్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపిపి నిరంజన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఇతర ప్రముఖ ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, ముఖ్య భాగస్వాములు పాల్గొన్నారు.

ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధి పరిరక్షణకుకు 6 కోట్ల విధులు మంజురు

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ అభివృద్ధికి మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధి, పరిరక్షణకు మరో రూ.6 కోట్ల నిధులు త్వరలోనే మంజూరు కానున్నాయి. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం భారీగా నిధులు కేటాయిస్తునందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

సుందరీకరణ, వాకర్స్ ట్రాక్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు

ఉప్పల్ నల్ల చెరువు అభివృద్ధి, పరిరక్షణకు పరమేశ్వర్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్న విషయం తెలిసిందే.త్వరలోనే నల్ల చెరువులో గుర్రపుడెక్క తొలగింపు, రిటైనింగ్ వాల్ నిర్మాణం, సుందరికరణ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు పనులు చేపట్టనున్నట్టుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని శుక్రవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ని పరమేశ్వర్ రెడ్డి కోరారు.

ప్రజలతోనే... ప్రజల కోసమే... ప్రజాసేవ చేయడమే..నా ధర్మం... ఎంపీఆర్!!

ప్రజా సేవ చేస్తున్న !! ఎంపీ ఆర్ కు!!! ప్రజలు నీరాజనాలు..

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆపదలో వచ్చిన వారిని ఆదుకోవడమే తన ధర్మం.. అన్నా అంటే.. నేనున్నానని.. ముందుకు వచ్చి.. అభయం ఇచ్చే దేవుడిలా ప్రజలతోనే...ప్రజల కోసమే... ప్రజాసేవ చేయడమే..నా ధర్మం... అంటూ..ముందుకు వెళుతున్న ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మంధముళ్ల పరమేశ్వర్ రెడ్డి (ఎంపీఆర్) కు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు నీరాజనాలు.. బ్రహ్మ రథాలు పడుతున్నారు..ఒక్కో బస్తీలో ఒక్కో బాధ..ఒక్కో ఇంట్లో ఒక్కో కష్టం... ప్రభుత్వ సహాయం కోరే వారి దగ్గర నుండి.. సర్కార్ ఆఫీసుల్లో పెండింగ్ లో ఉన్న పనుల వరకు పేదలకు సహాయం అందినప్పుడే నిజమైన ప్రజా పాలన.. సీఎం రేవంతన్న వెన్నుతట్టి ఇచ్చిన ప్రోత్సహం, నా ఉప్పల్ నియోజకవర్గ ప్రజల నమ్మకంతో... నిత్యం ప్రజల కష్టాలు తీర్చే.. మహ యజ్ఞం కొనసాగుతోంది. ప్రతి రోజు ఎంతో ఆశతో వచ్చే నా ప్రజల కోసం.. పనిచేస్తూనే ఉంటా.. వారి కష్టాలు తీర్చే ప్రయత్నం ఎల్లప్పుడు చేస్తూనే ఉంటా.. ప్రజలు నా వెన్నంటి ఉన్నన్ని రోజులు వారి వెన్నంటి నేను కూడా ఉంటానని ప్రజలకు హామీ ఇస్తున్నానని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు.

మూసీ నది పరివాహ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరాన్ని బ్యూటిఫికేషన్ చేయాలి

టిపిసిసి సెక్రెటరీ కోట్ల శ్రీనివాస్

విద్యానగర్, ఆగస్టు 23బీ(వాయిస్ టూ డే) అన్యాక్రాంతమైన భూములు చెరువులు కుంటలు మూసీ నది పరివాహ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరాన్ని బ్యూటిఫికేషన్ చేయాలని టిపిసిసి సెక్రెటరీ కోట్ల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి హైడ్రాకు విజ్ఞప్తి చేశారు. విద్యానగర్‌లోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో కోట్ల శ్రీనివాస్ మాట్లాడారు. జంట నగరాలు ఉస్మాన్ సాగర్, గండిపేట నీరు అందిస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం బడా బాబులకు ఆ భూములను కట్టబెట్టి జలాశయాలను పనికిరాకుండా చేయాలని చూసిందని మండిపడ్డారు. భవిష్యత్తు తరాలకు నీటి విషయంలో జంట నగరాలు దెబ్బ తినే విధంగా గత ప్రభుత్వం చేసిన పనికి ఏ చెట్టుకు ఉరివేసిన తప్పులేదన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపు ఏమాత్రం కాదని, జలాశయాలు ఉండవలసిన స్థలంలో నిర్మాణాలు చేస్తే తర్వాత జనరేషన్ ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. హైడ్రా చేస్తున్న పనికి సబండ వర్గాలు స్వాగతిస్తున్నాయి కాబట్టి అక్కడ ఉన్న వాటిని కూలగోట్టి వాటిపై ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వానికి హైడ్రాకు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

విజృంభిస్తున్న డెంగ్యూ, మలేరియా మొద్దు నిద్రలో జిహెచ్ఎంసి

నివారణ చర్యలు తీసుకోవాలి

సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్

సికింద్రాబాద్, ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): జిహెచ్ఎంసి నిర్లక్ష్యంతో నగరంలో చాప కింద నీరు లాగా డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయని వీటిని అరికట్టడంలో జిహెచ్ఎంసి విఫలమైందని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. రోగాలు వ్యాప్తి చెందకుండా వాటికి కారనమైన దోమల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతూ సికింద్రాబాద్ జోన్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్ జోన్ పరిధిలో మురికివాడలు ఎక్కువగా ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, పారిశుద్ధ్య పనులు పడకేసాయని, దీంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా రోగాల బారిన పడుతున్నారని దీనికి తోడు కలుషిత మంచినీటి సమస్యతో సికింద్రాబాద్ ప్రజలు చాలా ఇబ్బందులకు అనారోగ్యానికి గురవుతున్నారనీ, రోగాలను అరికట్టు టకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, నాయకులు గౌరీ నాగరాజ్, శ్రీహరి, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

- పెద్దంపల్లి గ్రామ రైతులు

పాసుబుక్కుల కోసం ఏండ్లుగా అన్నదాతల ఎదురు చూపులు

33 ఏండ్లుగా భూములను సాగు చేసుకుంటున్నమని వెల్లడి

జమ్మికుంట ఆగస్టు 23 (వాయిస్ టుడే): తాము 33 ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు ఆన్ లైన్ పాస్ బుక్ ల కోసం జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామ రైతులు ఎదురుచూస్తున్నారు. గ్రామ శివారులోని సర్వే నంబర్. 1405 లోని 118 ఎకరాల భూమిని అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నెదురుమల్లి జనార్దన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు 20 గుంటల చొప్పున పంపిణీ చేశారు. డిసెంబర్ 9, 1991 న లబ్ధిదారులకు లావోని పట్టాలను ప్రభుత్వ అధికారులు అందజేశారు. నాటి నుంచి నేటి వరకు అంటే 33 ఏండ్లుగా రైతులు మోకాపై ఉండి సాగు చేసుకుంటున్నారు. ఈ భూములలో పంటల సాగు కు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జమ్మికుంట నుంచి ఎరువులను అందజేశారు. అప్పట్లో రుణాలు సైతం అన్నదాతకు ఇచ్చారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఐదేళ్ల ముందు నుంచి మాత్రం రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. ధరణికి సంబంధించిన నూతన పాస్ బుక్కులు తమకు ఇవ్వాలని రైతులు గత ప్రభుత్వ హయాంలో కోరారు. ఈ విషయమై అప్పటి బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరికీ వినతి పత్రాలు సమర్పించారు. అయినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మార్పు జరిగిన నేపథ్యంలో ప్రస్తుత సర్కారు రైతులకు న్యాయం చేయాలని, తమకు పాస్ బుక్కులు అందజేయడంతో పాటు రుణాలకు అనుమతి ఇచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గత ప్రభుత్వంలో ఈ విషయమై ఎన్నో మార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిపినప్పటికీ కనీసం గా పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందని, న్యాయం చేసే దిశగా పనులు జరుగుతాయని ఆశిస్తున్నట్టు రైతులు వెల్లడించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంలో సేవాదళ్ కార్యకర్తలు కృషి గణనీయం

రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్లో రాష్ట్ర సేవాదళ్ కార్యకర్తలు నాయకులు ఎంతో చిత్తశుద్ధితో పనిచేసే రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడంలో సేవాదళ్ కార్యకర్తలు కీలక బాధ్యత వహించారని, వారందరికీ తాను కృతార్థుడనని రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. శుక్రవారం రోజు గాంధీభవన్లో కాంగ్రెస్సే సేవాదళ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ పదవి సంవత్సరం పూర్తి చేసుకొని సందర్భంగా గత 365 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ఎమ్మెల్యే ఎలక్షన్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాలలో సేవాదళ్ కార్యకర్తలు పనిచేసి గెలుపు కొరకు కృషి చేశారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపు కొరకు శ్రమతో కూడిన రోజువారీగా ప్రచారం చేసి రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నాయకత్వంలో పేద ప్రజలకు ఆర్ గ్యారంటీలు రుణమాఫీ జరుగుతుందికానీ మహిళలకు బస్సు ఫ్రీ గాని గ్యాస్ 500 ఆరోగ్యశ్రీ గాని ప్రజలకు రాబోయే రోజుల్లో మేలు జరుగుతుందని,ఇప్పటికి ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాయి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థులను గెలిపించినందుకు కృతజ్ఞతలు, అలాగే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన సేవదాల్ మెంబర్స్ గెలుపులో కృషి చేశారు.రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి పార్టీ ప్రతిష్ట కోసం గ్రామస్థాయిలో మండల స్థాయిలో బూత్ కమిటీలు వేయాలని అలాగే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి కౌన్సిలర్స్ ఎన్నికల్లో సేవాదళ్ ముఖ్య పాత్ర వహించి మన పార్టీ అభ్యర్థులు గెలుపు కొరకు కృషి చేయాలని, అవకాశం ఉంటే మీరు కూడా పోటీ చేయండి నేను మీకు అండగా ఉంటా రేవంత్ రెడ్డి మన ముఖ్యమంత్రి నాయకత్వంలో అలాగే మన ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కు అండగా ఉంటూ ప్రతి ప్రోగ్రాం మాకు పాల్గొంటున్నారు.మాకు ఇచ్చే రాబోయే రోజుల్లో మా రాష్ట్ర అధ్యక్షులు మిద్దెలజితేందర్ కి కార్పొరేషన్ చైర్మన్ ఎమ్మెల్సీ గా ఇవ్వాలని సేవాదళ్ తరఫున కోరుచున్నామని పలువురు సేవాదళ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, రాష్ట్ర కార్యదర్శి మధు, మహిళ సేవాదళ్ ప్రెసిడెంట్ కే శకుంతల రెడ్డి, యాదాద్రి జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ మహిళలు సేవల నాయకులు సంగీత రాజమణి జిల్లా వైస్ ప్రెసిడెంట్ అండ్ కార్యదర్శి మధు బాలరాజ్ రవీందర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా జర్నలిస్టులపై దాడి ఘటనలో నిందితులపై కఠిన చర్యలేవి!

డిజిపికి, రాష్ట్ర మహిళా కమిషన్‌కు తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ఫిర్యాదు

నిందితులపై కఠిన చర్యలకు సిఫార్సు

సికింద్రాబాద్, ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం, నాగర్ కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీకి సంబంధించి లబ్ధిదారుల వివరాలు తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టు కు వెళ్లిన జర్నలిస్టులు సరిత, విజయ రెడ్డి ల పై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది కార్యకర్తలు ఒక్కసారిగా అతి ప్రదర్శించి దాడికి దిగారు. సిఎం గ్రామంలోకి వెళ్లిన ఇద్దరు జర్నలిస్టు లని, టెక్నీషియన్, కెమెరా మెన్ల చుట్టూ అధికార పార్టీ శ్రేణులు గుమిగూడి, అనంతరం మహిళలతో అసభ్యంగా ప్రవర్తించి వారి వద్ద నుంచి ఫోన్లు, మైకులను గుంజుకున్నారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారి

తీసింది. దీనిపై జర్నలిస్టు సంఘాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం విధి నిర్వహణ లో ఉన్న ఇద్దరు మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపింది.

మహిళా జర్నలిస్టుల పట్ల ఇలాంటి సంఘటన జరగడం హేయమైన చర్య అని, ఇలాంటి సంఘటనలతో మహిళలకు స్వేచ్ఛ లేకుండా పోతుందని, సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన అధికార పార్టీ నాయకుల్ని ప్రభుత్వం కఠినంగా శిక్షించి మహిళల పట్ల గౌరవాన్ని చాటాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ను, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నెరేళ్ల శారద ను కలిసి తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం నేతలు ఫిర్యాదు చేశారు. వెంటనే నిందితులను నాన్ బైలబుల్ వారెంట్ కింద అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల కాలంలో మహిళా జర్నలిస్టులపై దాడులు జరిగిన సంఘటనలు లేవని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లో అదీ ముఖ్యమంత్రి గ్రామంలో జరగడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులపై దాడి సంఘటనలో ప్రభుత్వం పార్టీలకతీతంగా వ్యవహరించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ అలాల, కోశాధికారి సతీష్, హైదరాబాద్ కమిటీ ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, జాయింట్ సెక్రటరీ తేజ వ్యాసు బెస్త, స్పోక్ పర్సన్ కృష్ణమోహన్, మదవేని శ్రీనివాస్, మహిళా జర్నలిస్టులు భవాని, మమత, సారిక, సరిత తదితరులు పాల్గొన్నారు.

నెర్రపల్లి పంచాయతీ ముందు ప్లాట్ల బాధితుల ధర్నా

ధరణి పోర్టల్ పెట్టిన చిచ్చు బాధితుల ఆందోళన

20 సంవత్సరాలు గడిచిన పాత యజమాని పేరే అదును చూసి కార్యదర్శి నిర్వాకం?

లబోదిబోమంటున్న ప్లాట్ల యజమానులు

కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం: ఆగస్టు23 (వాయిస్ టుడే) పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని ప్లాట్లు కోల్పోయిన బాధితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, నెర్రపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్లాట్లు కోల్పోయిన బాధితులు, పంచాయతీ కార్యదర్శి వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 81లో గల పట్టా భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు 2004లో ప్లాట్లుగా విభజించి దివ్య సాయి నగర్, శ్రీ సాయి మిత్ర హౌసింగ్ కార్పొరేషన్ పేరుతో అమ్మకాలు చేపట్టారు. ఉద్యోగులు, రిటైర్ ఉద్యోగులు, వ్యాపారులు సుమారు 750 ప్లాట్లను విక్రయించినట్లు తెలిపారు. మేము మా ప్లాట్ లలో

నిర్మాణాలు చేసుకోవడానికి గ్రామపంచాయతీ పర్మిషన్ కోసమని కార్యదర్శిని సంప్రదించగా మేము అనుమతులు ఇచ్చేది లేదు కావున మీరు హెచ్ఎండిఏ నుంచి అనుమతులు తెచ్చుకోవాల్సిందిగా తెలిపారని అన్నారు. కానీ ఇప్పుడు గత 20 సంవత్సరాల క్రితం భూమిని అమ్మిన యజమాని పేరు ఇప్పుడు ధరణి పోర్టల్ లో రావడంతో గమనించి భూ యజమాని, పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు ఇవ్వడంతో, వారిద్దరు మీలాకతై, ప్లాట్ల యజమానులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా లక్షలాది రూపాయలు వెచ్చించి విక్రయించిన ప్లాట్లను కూల్చివేయటాన్ని తీవ్రంగా ఖండించారు. గత నాలుగేళ్లుగా పోలీస్ స్టేషన్లో కంప్లీట్ చేయడం జరిగిందని, కోర్టు వారిపై స్టే కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. న్యాయస్థానం ఉత్తర్వులను బేకాతర చేస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి పై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి కూల్చివేసిన ప్లాట్లపై విచారణ చేసి మాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని బాధితులు కోరారు ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు పురుషోత్తం రెడ్డి బాధితులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి....

నెర్రపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ మేము ఎక్కడ కూడా పొరపాటు చేయలేదు, ఎవరైతే ఫిర్యాదుదారు వచ్చి మా భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా, కొందరు ప్రైవేటు వ్యక్తులు నిర్మాణాలు చేపడుతున్నారని మాకు ఫిర్యాదు చేయడంతో, పై అధికారుల సూచన మేరకే నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందని, మేము ఎవరితో కూడా మీలాఖత్ కాలేదని తెలిపారు.

కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటా

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

హుజూరాబాద్ ఆగస్టు 23 (వాయిస్ టుడే): కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటూ చేయూత అందిస్తానని, ఆపద ఉన్నవారు సమాచారం అందిస్తే తప్పకుండా స్పందిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులను శుక్రవారం రోజున అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధులు కొంతవరకు కుటుంబాలకు భరోసాగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు జరుగుతున్నాయని, రోగులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్లను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో అదనపు బెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

తొర్రూరు, ఆగస్ట్ 23 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణ కేంద్రంలోని వికాస్ స్కూల్లో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉదయం నుండి విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, ఎస్సే రైటింగ్, అంతరిక్ష పరిశోధనకు సంబంధించిన ఎగ్జిబిషన్ వంటి అంశాలతో పాటు సెమినార్స్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు అనేక రకాల స్పేస్ షిప్పులని అలాగే రోవర్లని తయారుచేసి ప్రదర్శన చేయడం జరిగింది. అంతరిక్ష పరిశోధనలో భారతదేశం, చంద్రయాన్ 3 వంటి అంశాలపై విద్యార్థులు సెమినార్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గారు మాట్లాడుతూ భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు అంతరిక్షంలో కూడా ప్రపంచ దేశాల కంటే ముందుందని విద్యార్థులు శాస్త్రీయతను అలవర్చుకొని మునుముందుకు సాగాలని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, నాగరాజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి మహిళకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

13 సం. నిండిన వారి జాబితా సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ఆగస్టు 23(వాయిస్ టుడే)ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని, ఐ.సి.డి.యస్, ఆరోగ్య శాఖ సమన్వయంతో 13 సంవత్సరాలు నిండిన బాలికలు, మహిళల జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం సభ సమీక్షలో భాగంగా ఐసిడియస్, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రతి మహిళ ఆరోగ్యవంతురాలు కావాలని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఐ.సి.డి.యస్, ఆరోగ్య శాఖ సిబ్బంది పరస్పర సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారీగా గ్రామ స్థాయిలో 13 సంవత్సరాలు నిండిన ప్రతి బాలిక, మహిళల జాబితాను సిద్ధం చేయాలన్నారు. వారందరికీ ప్రతి మూడు నెలలకోసారి పూర్తి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారి ఆరోగ్యంలో ఏమైనా సమస్యలు ఉండే గుర్తించి వారికి సూచించాలన్నారు. మహిళలు తీసుకోవాల్సిన ఆహారం, పరిశుభ్రత, వ్యాయామం వంటి వాటి గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రయివేటు ఆస్పత్రిలో ఎంతో ఖరీదుతో కూడిన ఈ వైద్య పరీక్షలు జిల్లాలోని ప్రతి మహిళ వినియోగించుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు గుర్తించిన బరువు, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశయ్, ట్రెయినీ కలెక్టర్, అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత పాల్గొన్నారు.

ఏ ఎస్ ఐ లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివి

- వీడ్కోలు సమావేశంలో ఇన్స్పెక్టర్ వరగంటి రవి

జమ్మికుంట ఆగస్టు 23 (వాయిస్ టుడే): జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందుతున్న లక్ష్మారెడ్డి సేవలు మరువ లేనివని ఇన్స్పెక్టర్ వరగంటి రవి అన్నారు. ఈనెల 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న లక్ష్మారెడ్డి ముందస్తు గా సెలవు పై వెళ్తుండడంతో ఆయనకు శుక్రవారం పోలీస్ స్టేషన్లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ఏఎస్ఐ లక్ష్మారెడ్డి బాధ్యతగా తన విధులు నిర్వహిస్తూ అటు అధికారుల నుండి ఇటు ప్రజల నుండి మంచి పేరు తెచ్చుకున్నారని మచ్చలేని అధికారిగా గుర్తింపు తెచ్చుకొని పదవి విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఇన్స్పెక్టర్ అన్నారు. లక్ష్మారెడ్డి తన శేష జీవితాన్ని ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి హాయిగా గడపాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్లు సదయ్య, మోహన్,ప్రవళిక, యాకూబ్, హోమ్ గార్డ్స్ అశోక్, రమేష్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం నాణ్యత ప్రమాణాలను పాటించాలి

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా ఆగస్టు:23(వాయిస్ టుడే) విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద అందించే సన్న బియ్యం నాణ్యత ప్రమాణాలను పాటించాలని– అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు,శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలతో జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీ లు, ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులకు అందిస్తున్న సన్నబియ్యం నాణ్యతను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు,సన్న బియ్యం నాణ్యత పరిశీలనలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తానాబాద్ లో అందిస్తున్న సన్న బియ్యం నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు,సన్నబియ్యం నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి లోపాలు ఉన్న బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ అధికారులను హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

గంజాయితో పట్టుబడిన యువకుడి అరెస్ట్

భీమదేవరపల్లి వాయిస్ టుడే ఆగష్టు 23: గంజాయి అమ్ముతున్న వ్యక్తినీ ముల్కనూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుండి పోలీసులు సుమారు ఆరు వేల రెండు వందల యాభై రూపాయల విలువగల 250 గ్రాముల గంజాయితో పాటు, ఒక సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబందించి ఎల్కతుర్తి సి ఐ పి రమేశ్ వివరాలు తెలుపుతూ తేదీ శుక్రవారం రోజున కొత్తపల్లి గ్రామ శివారులో ముల్కనూర్ యస్ ఐ ఎన్ సాయి బాబు మరియు తన సిబ్బంది మరియు టాస్క్ ఫర్స్ పోలీస్ సిబ్బంది వాహనాల తనేఖీ చేస్తుండగా ఒక వ్యక్తి నీ అనుమానం వచ్చి పట్టుకోగా అతని వద్ద 250 గ్రాముల గంజాయి దొరికినది. పట్టుబడిన వ్యక్తి నీ పోలీసులు విచారణ చేయగా మాట్ల దిలీప్, 2022 సంవత్సరం నుండి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా గంజాయి తాగడం అలవాటు అయి నాగపూర్ నుండి తెచ్చుకొని తాగుతూ, తనకి డబ్బులు అవసరం ఉన్నపుడు తాను తెచ్చిన గంజాయి లో కొంత అమ్ముతున్నాడు .లిఅదే క్రమం లో నాగపూర్ నుండి తెచ్చిన గంజాయి నీ ఎవరికైనా అమ్ముదామని కొత్తపల్లి గ్రామ శివారు లో ఉండి పోలీస్ వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకోవడం జరిగినది.పట్టుబడిన వ్యక్తి పై కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజర్ పరచ్చడం జరిగిందని సి ఐ గారు తెలియజేశారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ముల్కనూర్ సబ్ ఇన్స్ స్పెక్టర్ సాయి బాబు , హెడ్ కానిస్టేబుళ్ళు నాగేశ్వర రావ్ , కానిస్టేబుల్ తిరుపతి, మోహన్ బాబు, వెంకటేశ్వర్లు, శోభన్ బాబు, శివరాజు, రాజు, సదానందం సి ఐ అభినందించారు.

విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పెంచుకోవాలి

...రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ జగదీశ్

వీణవంక ఆగస్టు 23 (వాయిస్ టుడే): 21 వ శతాబ్దంలో విద్యార్థులు అందరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ జగదీశ్ అన్నారు. పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముక్లలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు వివిధ ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న వయసు నుండే ఆర్థిక అంశాలపై అవగాహన కలిగివుండటం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ఈ అంశాలన్నింటినీ తల్లితండ్రులకు, సమాజానికి తెలియచేయవలసిన భాధ్యత విద్యార్తులకు ఉందని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా మేనేజర్ తాన్య రిజర్వ్ బ్యాంకులో విద్యార్థులకు ఉన్న ఉద్యోగ ఉపాధి అవకాశాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ FLC ఆనంద కుమార్, వీణవంక ఎస్బిఐ మేనేజర్ శ్రీనివాస్, UBI మేనేజర్ శివ, పాఠశాల ప్రిన్సిపాల్ వేణు గోపాల రెడ్డి, ఉపాధ్యాయులు హఫీజ్, అంజయ్య సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (CFL) హుజూరాబాద్, జమ్మికుంట సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని శాఖలు సమష్టిగా కృషి చేస్తేనే డ్రగ్స్, గంజాయి రహిత సమాజం ఏర్పడుతుంది

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ఆగస్టు 23(వాయిస్ టుడే)కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి అని, మిషన్ పరివర్తన్‌లో భాగంగా గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలి అని అన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలల్లో పాఠశాల లలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని, మత్తు పదార్థాల బారిన పడటం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనమవుతుందన్నారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూల కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్మూలన కు కమిటీలను ఏర్పాటు చేసి,విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రావ్యల దూరంగా ఉండాలని, వాటిపై అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలని కలెక్టర సూచించారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల మండల జిల్లా స్థాయిలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేకతపై వ్యాసరచన,డిబేట్, పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.మత్తు పదార్థాల నిర్మూలన కు జిల్లా స్థాయి తో పాటు నియోజకవర్గం స్థాయి లో కమిటీ లను ఏర్పాటు చేయాలి అని అన్నారు. కాన్సియస్ క్లబ్ లు సమర్ధవంతంగా పని చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలి అని, గతంలో గంజాయి కేసు లో పట్టుబడ్డ వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలి అని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఎఫ్ఓ బాలామణి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి నైపుణ్య శిక్షణ దరఖాస్తులకు ఈ నెల 24న చివరి తేదీ

బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్

కరీంనగర్ ఆగస్టు 23(వాయిస్ టుడే)ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ tgbestudycircle.cgg.gov.in ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. హైదరాబాద్ కుషాయిగూడలోని 'ఎల్డీ హెూప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ' ద్వారా 100 మందికి ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.

మాజీ హెూంగార్డు హత్య కేసులో రౌడీ షీటర్ అరెస్ట్

నలభై ఎనిమిది గంటల్లో హత్య కేసును చేదించిన పోలీసులు

డాక్టర్ మహేందర్ దాడి కేసులో మరో ఇద్దరు నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడించిన ఏసిపి గజ్జి కృష్ణ

సుల్తానాబాద్,పెద్దపల్లి ఆగస్టు–23(వాయిస్ టుడే) ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన మాజీ హెూంగార్డు మాటూరి విజయ్ కుమార్ హత్య కేసులో రౌడీ షీటర్ పులిపాక శ్రీకాంత్ ను నలభై ఎనిమిది గంటల్లో పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి గజ్జి కృష్ణ వివరాలను వెల్లడించారు. కొలనూరు గ్రామానికి చెందిన మాజీ హెూంగార్డు మాటూరి విజయకుమార్ కు గోదావరిఖనికి చెందిన రౌడీషీటర్ పులిపాక శ్రీకాంత్ కు గొడవ జరిగి ఒకరినొకరు నెట్టు కోవడంతో మాజీ హెూంగార్డ్ మాటూరు విజయకుమార్ సైడ్ డ్రైనేజ్ లో పడగా వెంటనే రౌడీషీటర్ పులిపాక శ్రీకాంత్ తన వద్దనున్న కత్తితో విజయ్ కుమార్ కడుపులో పొడవడంతో విజయ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు. రౌడీ షీటర్ పులిపాక శ్రీకాంత్ కు గతంలో నేర చరిత్ర ఉందని ఎసిపి గజ్జి కృష్ణ తెలిపారు. హత్య జరిగిన నలభై ఎనిమిది

గంటల్లో నిందితుడు పులిపాక శ్రీకాంత్ కొరకు గాలింపు చర్యలు చేపట్టగా గోదావరిఖనిలో నిందితున్ని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు ఏసిపి గజ్జి కృష్ణ స్పష్టం చేశారు. కాగా హత్య జరిగి చేదించి నిందితుడిని పట్టుకున్న సీఐ సుబ్బారెడ్డి ఎస్ఐలు అశోక్ రెడ్డి శ్రావణ్ కుమార్ ఓంకార్ యాదవ్ తో పాటు పోలీస్ సిబ్బందిని ఎసిపి గజ్జి కృష్ణ అభినందించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ హత్య నేరాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి గజ్జి కృష్ణ హెచ్చరించారు.

డాక్టర్ మహేందర్ దాడి కేసులో మరో ఇద్దరు నిందితుల అరెస్ట్

కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ ను ఇటీవల దాడి చేసిన కేసులో గతంలో ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపగా గురువారం అదే దాడి కేసులో మరో ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి గజ్జి కృష్ణ తెలిపారు. ఎసిపి గజ్జి కృష్ణ తెలిపిన వివరాల మేరకు పెద్దపల్లి విద్యానగర్ కు చెందిన కాశి పాక విజయ కాల్వ శ్రీరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పందిల్ల సబ్ సెంటర్లో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తుందని, విధుల్లో భాగంగా డాక్టర్ మహేందర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే మెమో జారీ చేస్తానని చెప్పడంతో, కక్ష పెంచుకున్న విజయ ఈసాల తక్కల్లపల్లి కి చెందిన అన్నం కృష్ణ తోపాటు మరో ఆరుగురు వ్యక్తులు మహేందర్ విధులు ముగించుకొని వస్తుండగా మంగపేట శివారు బూరుగుపల్లి వద్ద మహేందర్ కారుకు అడ్డు తిరిగి దాడి చేయడంతో మహేందర్ కి తీవ్ర గాయాలు కాగా తేదీ ఇరవై రెండు గురువారం గంగారం ఎక్స్ రోడ్ వద్ద పక్క సమాచారంతో కాశి పాక విజయతో పాటు అన్నం కృష్ణను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎసిపి గజ్జి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐలు అశోక్ రెడ్డి శ్రావణ్ కుమార్ ఓంకార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

బదిలీపై వెళ్తున్న "ఏఈవో "కు ఘనంగా వీడ్కోలు

ఇళ్ళంతకుంట :ఉద్యోగ రీత్యా బదిలీపై వెళ్తున్న మండలంలోని పొత్తూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి దొడ్ల లత శ్రీ కి రైతులు ,ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు .పొత్తూర్ గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బదిలీపై సిరిసిల్లకు వెళ్తున్న దొడ్ల లత శ్రీతో పాటు ఏవో సురేష్ రెడ్డి ని రైతులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం ఉద్యోగములో చేరి మొదటగా పొత్తూర్ క్లస్టర్ కు ఎంపిక కావడం నా అదృష్టమన్నారు .ఏడు సంవత్సరాలు క్లస్టర్ గ్రామాల్లోరైతులకు సేవ చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఆమె భావోద్వేగానికి గురి అయ్యారు. ఎల్ల వేళలా అందుబాటులో ఉండి సేవలందించిన అధికారి అని రైతులు కొనియాడారు .ఇలాంటి అధికారిని కోల్పోవడం బాధాకరమని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ గ్రామాల రైతులు ,ప్రతినిధులు పాల్గొన్నారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ డాక్టర్ సత్య శార

ఆరోగ్య శిబిరం, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లను తనిఖీ.

వరంగల్ (వాయిస్ టుడే) ఆగస్టు 23: మలేరియా, డెంగ్యూ విష జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శుక్రవారం నర్సంపేట మండలంలోని బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనఖి చేశారు. ఫీవర్ సర్వే మందుల రికార్డులను తనిఖీ చేశారు. మలేరియా డెంగ్యూ , విష జ్వరాల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా జ్వరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు ఇప్పటికే జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలకు జ్వరాల టెస్ట్ కిట్లను అందించామని, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరగాలని కలెక్టర్ సూచించారు. ఒకవేళ మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలతో సీరియస్ గా ఉంటే ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని అన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందితో పాటు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. బానోజీపేటలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి అందిస్తున్న వైద్యం గురించి రోగులకు కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. హెల్త్ క్యాంప్ లో రోగులకు అందిస్తున్న ఔషధాలను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నర్సంపేట లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతోపాటు మెనూను తు.చ. తప్పకుండా పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు పారిశుద్ధ్యం మెరుగుపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరుణ్ చంద్ర, రెసిడెన్షియల్ స్కూల్ ప్రత్యేక అధికారి ఇసాక్ అలీ, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీ డబ్ల్యూ యం సి క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధం చేయండి

బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

వరంగల్ (వాయిస్ టుడే) ఆగష్టు 23: గ్రేటర్ వరంగల్ క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారుల ను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్మాణ పనులను శుక్రవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

ఈ సందర్భంగా క్యాంటీన్ లో పూర్తిచేసిన ప్లాస్టరింగ్ పనులను పరిశీలించిన కమిషనర్ క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పెయింటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని ఈ సందర్భం గా కమీషనర్ అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ డి ఈ రవి కిరణ్ ఏ ఈ రాగి శ్రీకాంత్ టిఎంసి రమేష్ సి ఓ రజిత వర్క్ ఇన్స్పెక్టర్ కాంటేష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా కేంద్రంలో రోడ్డుపై తుపాకీ కలకలం

వరంగల్ (వాయిస్ టుడే) ఆగస్టు23: వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎం జంక్షన్ లో గన్ ను పారేసుకున్నాడు ఓ సి ఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్ ఈ సంఘటన శుక్ర వారం ఉదయం వెలుగులోకి వచ్చింది. వరంగల్ ఎంజీఎం జంక్షన్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న బెటాలియన్ ను తరలించే క్రమంలో రోడ్డు పైన గన్ పడిపోయినట్టు తెలుస్తుంది..ఆ గన్ ను గుర్తించిన వరంగల్ మహానగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికుడు వెంటనే అధికారులకు సమాచారం అందించారు.

ఆ తుపాకీని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ కు అందించాడు వరంగల్ మహా నగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికుడు. ఇక తుపాకీ సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఇక దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు అని ఈ సంఘటన పై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది అని తెలిపారు.

జన వికాస ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం

తొర్రూర్ ఆగష్టు 23 వాయిస్ టూడే: తొర్రూర్ మండలం లోని చింతలపల్లి గ్రామము లో జన వికాస ఆధ్వర్యం లో లక్ష్మినరసింహ హాస్పిటల్ హన్మకొండ సహకారం తో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వ హించారు.ఈ సందర్భం గా సెంటర్ మేనేజర్ వై రమ మాట్లాడుతూ.,వైద్య పరీక్ష లు చేసి వైద్యం అందించడం చాల సంతోష కరమన్నారు.సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్త తీసు కోవాలని,పరిసరాల ను పరిశుభ్రం గా ఉంచు కోవాలన్నారు.గ్రామస్తులు ఉచితం గా అందించే వైద్య పరీక్ష ను సద్వినియోగం చేసు కోవాలని కోరారు.200 మంది కి వైద్య పరీక్ష లు నిర్వ హించారు.కార్యక్రమం లో డా.నిఖిల్,సుభాష్,కృష్ణవేణి,ప్రసన్న,రాజేష్,కో-ఆర్డినేటర్ లు శైలజ,శోభరాణి,గ్రామ-కార్యదర్శి-ఆంజనేయులు,కారోబార్-సంతోష్,కవిత,గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.

రుణమాఫీపై ఎర్రబెల్లి దుష్ప్రచారం సరికాదు

తొర్రూరు, ఆగస్ట్ 23 వాయిస్ టుడే : రుణమాఫీపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి ధర్నాలు చేసి దుష్ప్రచారం చేయడం సరైంది కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ లతో కలిసి సంతోష్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతుల గురించి పట్టించుకోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులను రెచ్చగొట్టి ధర్నాలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. ధర్నాలో బిఆర్ఎస్ నాయకులు తప్ప ఒక్క రైతు కూడా పాల్గొనలేదన్నారు.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపారని, రైతులకు క్షమాపణ చెప్పాల్సింది బిఆర్ఎస్ నాయకులు తప్ప సీఎం రేవంత్ రెడ్డి కాదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 నెలలోనే ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలు అమలు చేసి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు రుణమాఫీ చేస్తున్నామని చెప్పడంతో రైతులు రుణాలను రెన్యువల్ చేసుకోకపోవడంతో కొంతమంది రైతులు నష్టపోయారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పు చేయడం వల్ల అందరికీ రుణమాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ పేరుతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు రైతుల వద్దకు పోయే నైతిక హక్కు లేదని తెలిపారు.తొర్రూరు మున్సిపాలిటీలో గత ఎన్నికల ముందు అభివృద్ధి పనులకు టెండర్లు కాకపోయినా ముందస్తు శంకుస్థాపనలు చేశారని అన్నారు. రుణమాఫీ పై రైతుల వద్దకు రావడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చెవిటి సధాకర్,కందాడి అచ్చిరెడ్డి,మోత్కూరు రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, సమయ గౌడ్,తాళ్లపల్లి బిక్షం గౌడ్, ముద్దం విక్రం రెడ్డి,దొంగరి శంకర్, అలువాల సోమయ్య, బిజ్జాల అనిల్, జలీల్, జగన్, జలగం వెంకన్న,బొలగాని శ్రీనివాస్,రామచంద్రు,మహబూబ్, యూత్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్, తంగళ్ళపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిట్ లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

పాల్గొన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మరియు NRSC సైంటిస్ట్

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) వరంగల్ లో శుక్రవారం విద్యార్థులు మరియు ఫ్యాకల్టీలతో కలిసి జాతీయ అంతరిక్ష దినోత్సవం 2024 ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మరియు వివిధ పాఠశాలల నుండి దాదాపు 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా రోజు యొక్క ప్రాముఖ్యత గురించి వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసారు. విద్యార్థులతో ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ రతీష్ కుమార్ మాట్లాడారు. విశిష్ట అతిథి, వక్త డాక్టర్ వి.ఎం చౌదరి, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (%చీ=ాజ%) సెంటర్ ఇస్రో నుండి సైంటిస్ట్ ఆహార భద్రత కోసం స్పేస్ అప్లికేషన్‌ల పాత్ర అనే అంశంపై ప్రసంగించారు. స్కైరూట్ ఏరోస్పేస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.వి.ఎస్. కిరణ్ చంద్రుని అన్వేషణ యొక్క ప్రస్తుత పోకడలు మరియు అవకాశాలపై ప్రసంగాన్ని అందించారు. అనంతరం మఖ్యఅతిథులతో ఇంటరాక్టివ్ సెషన్ మరియు పాఠశాల విద్యార్థుల కోసం ల్యాబ్ సందర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శిరీష్, హెచ్ సోనావానే, ప్రొఫెసర్ ఎల్.ఆంజనేయులు, ప్రొఫెసర్ డి.హరనాథ్, ప్రొఫెసర్ పి.సంపత్ కుమార్, ప్రొఫెసర్ ఉదయ్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

2లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే: సద్దాం

బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారు

కమీషన్లు దొరకక రోడ్డున పడి బ్యాంకుల ముందు ధర్నాలు

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: రాష్ట్రంలోని రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని వేలేరు మాజీ ఉప సర్పంచ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ అన్నారు. వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సద్దాంహుస్సేన్ మాట్లాడుతు దాదాపు గా ఇప్పటివరకూ 2లక్షలలోపు రుణమాఫి అయిన రైతులు ఒక్క వేలేరు మండల కేంద్రంలోనే 1326 మంది 10కోట్ల 15లక్షల రూపాయల వరకు రుణమాఫీ జరిగిందన్నారు. అంతేకాకుండా చిన్న చితక ఏవైనా సాంకేతిక సమస్యలు ఉన్నా మండల కేంద్రంలోని %ూూ% ని కూడా సంప్రదించవచ్చు అని.. ఎవరు చింతించాల్సిన పనిలేదు అని తెలిపారు. 10సంవత్సరాలు అధికారంలో ఉండి రేషన్ కార్డులు కూడా జారీ చేయని దిక్కుమాలిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. మీ తప్పిదాల వల్ల ఇవాళ కాంగ్రెస్ ప్రభూత్వాన్ని విమర్శించడం సిగ్గు చేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాట తప్పదు మడమ తిప్పదు అని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి నిరూపించారు అని సద్దాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు గ్రామ యూత్ అధ్యక్షులు ఇట్టబోయిన భరత్, ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, కూరపాటి శ్రీకాంత్, అజయ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

వైద్యం కోసం హాస్పిటల్‌కి వస్తే.. కొత్త జబ్బులతో ఇంటికి వెళ్తున్న రోగులు

సర్వజన హాస్పిటల్‌లో మౌలిక వసతులు కల్పించాలి

అపరిష్కృతంగా ఉన్న హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని హాస్పిటల్ ఎదుట సిపిఎం ధర్నా

సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 23) అపరిష్కృతంగా ఉన్న సర్వజన హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ పాత జబ్బు నయం చేసుకోవడానికి రోగులు హాస్పిటల్ కి వస్తే హాస్పిటల్ లో ఉన్న డ్రైనేజీ సమస్య వలన కొత్త రోగాలతో ఇంటికి వెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో హాస్పిటల్లో ఉన్న సమస్యలను అధ్యయనం చేయడానికి సిపిఎం టౌన్ కమిటీ సర్వే నిర్వహించిందని ఈ సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆయన అన్నారు. సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన నేటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని ఆయన ఆరోపించారు. హాస్పిటల్ కి వచ్చిన రోగులు ముఖ్యంగా డ్రైనేజీ లీక్ అవడం వలన డ్రైనేజీ ద్వారా వచ్చే దుర్గంధం తోటి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్లో ఈ ఎమర్జెన్సీ వార్డులో కనీసం వెంటిలేటర్లు పనిచేయడం లేదని మానిటర్లు పనిచేయడం లేదని డెంగ్యూ వ్యాధి నివారణకు అవసరమైన ప్లేట్లెట్ మిషన్ కూడా సక్రమంగా లేదని దీనివలన మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ పోస్టులు నర్సింగ్ పోస్టులు ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రోజుకి ఐదు మంది రోగులు వస్తున్న హాస్పిటల్ లో కేవలం మూడు స్ట్రేచర్లు మాత్రమే ఉన్నాయని ఆయన అన్నారు. జిల్లా కేంద్ర హాస్పిటల్ పరిస్థితులే ఈ రకంగా ఉంటే మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు సీజనల్ వ్యాధుల నుండి ఏజెన్సీ ప్రజలను కాపాడాలంటే మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలంటే ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి చేయాలని హాస్పిటల్ అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పటల్ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ నాయకులు బుర్ర వీరభద్రం ప్రమోద్ రామ్ చరణ్ నాగ దుర్గ రమా రామ కోటమ్మ రుహీన తదితరులు పాల్గొన్నారు

ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ కుక్కడపు ప్రసాద్

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల

కోదాడ, ఆగస్టు23 (వాయిస్ టుడే ప్రతినిధి) పేదల కోసం పేద ప్రజల కోసం అనిత్యం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే వ్యక్తి కుక్క డప్పు ప్రసాదు అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కోదాడ పట్టణం సుందరయ్య భవన్లో కుక్కడపు ప్రసాద్ నాలుగో వర్ధంతి సభ ఎం ముత్యాలు అధ్యక్షతన.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసాద్ నడిగూడెం మండలం రామపురం గ్రామంలో పుట్టి విద్యార్థి దశ నుండి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై నాటి నుండిచనిపోయేంతవరకు ఎర్రజెండా మార్క్సిస్టుపార్టీ నాయకుడు నిస్వార్థంగా పనిచేశారని వారన్నారు. కోదాడ పట్టణంలో సిపిఎం పార్టీని నిర్మాణం చేయడంలో గొప్ప వ్యక్తి అని, పార్టీతో పాటు ప్రజాసంఘాలు నిర్మాణం చేయడం కూడా అందెవేసిన చెయ్యి అని వారన్నారు. తన తండ్రి రంగయ్య వారసత్వాన్ని పనికి పుచ్చుకొని ఎర్రజెండా ప్రజల కోసం ఉద్యమాలు చేశారని ప్రజా సమస్యలే తన ధ్యేయంగా భావిస్తూ ఉద్యమం నడిపిన వ్యక్తి అని వారన్నారు. కోదాడ పట్టణంలో వార్డు మెంబర్ గా పని చేస్తూ ఆ వార్డు సమస్యల పై గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు అనేక పోరాటం నిర్వహించే వారిని వారన్నారు. మచ్చలేని కమ్యూనిస్టు నాయకుడు కుకడపు ప్రసాద్ అని వారన్నారు. ప్రసాద్ చనిపోవడం పార్టీకి కుటుంబానికి తీరం లోటుగా భావిస్తూ వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తున్నామని వారన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పట్టణంలో కమ్యూనిస్టు పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన బాధ్యత కమ్యూనిస్టు కార్యకర్తల పైన ఉందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో అందరూ కలిసి రావాలని ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో. ప్రజా వైద్యశాల,, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్ సూర్యనారాయణ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ. బసవయ్య దేవవరం వెంకటరెడ్డి జె .నరసింహారావు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు..సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు. చిలుకూరు మండల నాగటి రాములు. కౌల్దర్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా.రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు.పట్టణ కమిటీ సభ్యులు కుక్క డప్పు నళిని. దాసరి శ్రీనివాస్ షేక్ రెహమాన్ జి మరియ న్న సిహెచ్ భీమయ్య షేక్ బాలె మియా ఎన్ పాపచారి కుక్కడపు బాబు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన విద్యార్థి & యువత జాక్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ మల్కగళ్ల యస్వంత్

వాయిస్ టుడే ఆగస్టు 23 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా మల్కగళ్ల యస్వంత్ ని సిద్దిపేట జిల్లా బహుజన విద్యార్థి & యువత జాక్(బి ఎస్ వై జె ఎ సి) కన్వీనర్ గా రాష్ట్ర కో-కన్వీనర్ పవన్ కళ్యాణ్ నియమించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థుల చదువుల విషయంలో ,స్కాలర్షిప్ విషయంలో, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే(బి ఎస్ వై జె ఎ సి) ముందుండి పోరాడుతుంది అన్నారు.

రెవెన్యూ (ఆర్ఓఆర్)-2024 ముసాయిదా చట్టంపై చర్చా

ముసాయిదా చట్టం పై చర్చా కార్యక్రమం సంతోషం: నాయిని

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: నూతన ఆర్ఓఆర్-2024 ముసాయిదా చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి చాలా అంశాలు ఉన్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయిలో నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్)-2024 ముసాయిదా చట్టం పై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చర్చా కార్యక్రమానికి వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి తో పాటు రెవెన్యూ అధికారులు, జిల్లాలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఛైర్మెన్లు, విశ్రాంత రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నూతన చట్టానికి సంబంధించి సలహాలు, సూచనలు ప్రభుత్వానికి నివేదించేందుకు చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలతో పాటు ఇంకా ఏవైనా చేర్చాల్సిన అంశాలు, ఇంకా ఏవైనా లోపాలు ఉన్నట్లయితే ఈ చర్చా కార్యక్రమంలో తెలియజేసిన సలహాలు సూచనలు దోహదపడతాయన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నూతన చట్టం రూపకల్పనకు సలహాలు, సూచనలు తీసుకుంటుందన్నారు. నూతన చట్టం ముసాయిదాపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సంబంధిత అంశాలను తెలియజేసేందుకు ఇదొక మంచి అవకాశం అని, నూతన చట్టానికి అభిప్రాయాలు తెలియజేయాలని అన్నారు. హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ మాట్లాడుతూ 20 సెక్షన్లలో వివిధ అంశాలను నూతన రెవెన్యూ చట్టంలో పొందుపర్చారని పేర్కొన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు సంబంధించి హక్కులకు ముసాయిదా రూపకల్పన చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు భూములకు సంబంధించిన హక్కుల సమస్యలు, మ్యుటేషన్, ధరణీ లో ఎదురవుతున్న ఇబ్బందులు, నూతన చట్టంలో తీసుకురావాల్సిన వివిధ అంశాలు, తదితర విషయాల గురించి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో షాద్‌నగర్ బస్ డిపో ముందు ధర్నా

విద్యార్థులకు సమయానికి అనుకూలంగా బస్సు సర్వీసులను నడపాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్

షాద్ నగర్ /వాయిస్ టుడే /ఆగస్టు 23 షాద్ నగర్ : గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ చదువు కోవటానికి వస్తున్న విద్యార్థులకు స్కూలు కళాశాలకు చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులకు సమయాన్ని అనుకూలంగా బస్సు సర్వీసును నడపాలని భారత విద్యార్థి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో షాద్నగర్ డిపో కార్యాలయంలో ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ

విద్యార్థులకు బస్సులు లేక కాలేజీలకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎన్నోసార్లు డిపో మేనేజర్ గారికి వినతి పత్రాలు అందజేసిన వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిపో ముట్టడించడం జరిగింది ఇప్పటికైనా డిపో మేనేజర్ గారు స్పందించి విద్యార్థులకు ఇన్ టైంలో బస్సులు నడిపించాలని విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా నందిగామ మండల పరిధిలో ఆర్టీసీ బస్సులు ఆపటం లేదు వెంటనే ఆపే విధంగా డిపో అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిఎం ను డిమాండ్ చేశారు లేనిచో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుందని వారు అన్నారు విద్యార్థుల చేస్తున్న పోరాటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు అనంతరం డిపో అధికారులతో మాట్లాడి ఆయన విద్యార్థులు చదువుకోటానికి వస్తున్నప్పుడు వారి అనుకూలంగా బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు భగత్, మానస, లహరి,సాత్విక,షాలిని, వినోద్, తరుణ్, ఆకాష్,రాము విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

పసుపుతో అమ్మవారి అద్భుత రూపం

భక్తితో చిత్రించిన రామకోటి రామరాజు

వాయిస్ టుడే ఆగస్టు 23(సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి అమ్మ వారి చిత్రాన్ని పసుపు ఉపయోగించి అద్భుతంగా చిత్రాన్ని రూపొందించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి. రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ వారికి పసుపు అంటే చాలా ఇష్టం. అందుకే పసుపును మాత్రమే ఉపయోగించి అమ్మవారి చిత్రాన్ని చిత్రించానన్నారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు.

ఆప్పులు ఇచ్చేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో ఎందుకు !

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి!
రుణమాఫీ కాలయాపన చేయడం కోసం!
దరఖాస్తులు స్వీకరణ ఎందుకని

తెలంగాణ రైతు సంఘం జిల్లా

ఉపాధ్యక్షులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వం డిమాండ్

కోదాడ,ఆగస్టు 23(వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కోదాడ ఆర్డీవో కార్యాలయం ముందు ఈరోజు రైతులు ధర్నా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 70 శాతం రైతులకు రుణమాఫీ పోందలేని పరిస్థితి ఏర్పడింది అని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని, రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహణి నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రైతు ఎకౌంటు కు జమ చేయాలని, బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి అనంతరం ఇంచార్జి డీ ఏ వో బి అనిల్ బాబు గారికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు రుణమాఫీ సూర్యాపేట జిల్లా లో 30 శాతం రైతులకు మాత్రమే ఇప్పటి వరకు జరిగింది రైతులు చేతుల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు పాస్ పుస్తకాలు తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయాలు, రైతు వేదికలు, బ్యాంకులు చుట్టూ డెంగీ, చికెన్ గున్యా, వైరల్ ఇన్ఫెక్షన్ జ్వరాలు తో నడవలేని స్థితిలో తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు రోజు కో ప్రకటన చేస్తూ రైతులను మరింత గందరగోళం చేస్తున్నారు అని వారన్నారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జె బసవయ్య దేవర వెంకటరెడ్డి షేక్ సైదా ఏనుగుల వీరాంజనేయులు నాయకులు సిహెచ్ భీమయ్య వి రాములు. డి శ్రీనివాస్ సూర్యనారాయణ నరసింహారావు రాంబాబు రహీం తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ చేసే ఆరోపణలు కోడి గుడ్డు మీద ఈకలు పీకడం లాంటివే

- చేవెళ్ల కాంగ్రెస్ ఇన్చార్జి భీమ్ భరత్!

చేవెళ్ల..ఆగస్టు 23(వాయిస్ టుడే)ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధి తో, ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పాలన పై, బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కేటీఆర్ చేస్తున్న విమర్శలు, కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్టు ఉన్నాయని, చేవెళ్ల కాంగ్రెస్ ఇన్చార్జి భీం భరత్ గట్టి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం నాడు స్థానిక మండల, జిల్లా స్థాయి నాయకులతో ఏర్పాటు చేసిన భారీ పత్రికా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ , కనీసం ఉద్యోగులకి ఒకటో తారీఖు జీతం ఇవ్వలేని బి ఆర్ ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న హామీలను చూసి ఓర్వలేక దిగజారుడు ఆరోపణలు చెయ్యడం హాస్యాస్పదం అన్నారు.

ఉద్యోగాలకు ఒకటో తారీఖు జీతాల పంపిణీ మొదలు, మహిళల కు ఉచిత బస్ సౌకర్యం, రైతు రుణమాఫీ లాంటి హామీలను ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్న తీరును భీం భరత్ వివరించారు. ఇప్పటికైనా కేటీఆర్, మరియు ఇతర బి ఆర్ ఎస్ నాయకులు ప్రాజా తీర్పుని గౌరవించి మాట్లాడాలని హితవు పలికారు. ఇప్పటికే గత ప్రభుత్వ దొరల పాలకులను ప్రజలు గల్లా పట్టి , గద్దె దింపారని తెలిపారు. ఈ పత్రికా సమావేశం లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు మానయ్య , సీనియర్ నాయకులు గౌరీ సతీష్,వెంకట్ రెడ్డి , బద్రప్ప ,మండల ఉపాధ్యక్షుడు రవి, చేవెళ్ళ రాములు , సాయి , జైపాల్ రెడ్డి , మహేందర్ , సత్యనారాయణ మరియు సీనియర్ నాయకులు తదితరులు నాయకులు.... స్థానిక, మరియు జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన జ్యోత్స్న

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 23 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి మండలం నూతన తహశీల్దార్ జ్యోత్స్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా పని చేస్తున్న జ్యోత్స్న బదిలీపై తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.బెల్లంపల్లి మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన తహశీల్దార్ జ్యోత్స్న అన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల విభాగంలో వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. మండలంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణల నివారణకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.

పాఠశాలకు అనుమతులు వుండవ్...!

- గుర్తింపు లేకున్నా... గుట్టుగా నడుపుతున్నారు

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : చుంచుపల్లి మండల పరిధిలోని నంద తండా గ్రామపంచాయతీ నందు ఇటీవల కాలంలో వెలిసిన ఓ ప్రైవేటు పాఠశాలకు అనుమతులు లేవు. బిల్డింగ్ ఉంటే చాలు అధికారులను మేనేజ్ చేసి ఎలాంటి పర్మిషన్లు లేకున్నా పాఠశాల నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ మౌళిక సదుపాయాలు తో పాటు భవంతుల ఆధునీకరణ సైతం చేస్తున్నారు. పేద మధ్యతరగతి ప్రజలు తమ పిల్లల నాణ్యమైన విద్య కోసం ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్చుతున్నారు. ఇదే అదునుగా చేసుకొని ఒక విద్యావంతుడు విద్య ను వ్యాపారంగా చేస్తూ చుంచుపల్లి మండల పరిధిలోని నందా తండా గ్రామ పంచాయతీ నందు భారీ భవంతిని అద్దెకు తీసుకొని గుర్తింపు లేకున్నా గుట్టుగా నిర్వహిస్తున్నారు. అధికారుల వద్ద నుండి అనుమతి లేకుండానే ఒక పాఠశాల పేరుతో బోర్డును భవంతికి తగిలించి తరగతులు నిర్వహిస్తున్నారు. పరిసర ప్రాంతాల గిరిజన గ్రామాలను టార్గెట్ గా చేసుకుంటూ అర ,కొర అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో విద్యార్థులకు,విద్యాబోధన చేస్తూ కోట్లు గడిస్తున్నారు. నాణ్యమైన విద్యాబోధన చేస్తామంటూ అడ్మిషన్లు పూర్తి చేశారు. తమ పిల్లలకు మంచి విద్య అందుతుందని భావించిన తల్లిదండ్రులకు ఫీజుల రూపంలో చుక్కలు చూపెడుతున్నారు. నిన్న గాక మొన్న వెలసిన పాఠశాలలో అడ్మిషన్ ఫీజు, పుస్తకాలు, యూనిఫామ్, ప్రాజెక్టులు అంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో డబ్బులు లాగేస్తున్నారు. ఒక పాఠశాల నిర్వహించాలంటే చదువుతోపాటు పిల్లల ఆట పాటలకు పాఠశాల నందు క్రీడా మైదానం ఉండటం తప్పనిసరి. కానీ ఇందులో పాఠశాల ప్రాంగణం మొత్తం కేవలం భవంతి మాత్రమే ఉండడంతో విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం ఆడే ఆటలకు పూర్తిగా దూరమవుతున్నారు. పాఠశాల యాజమాన్యం మాత్రం అధికారుల అనుమతితోనే పాఠశాలను నిర్వహిస్తున్నాం అంటూ బుకాయిస్తున్నారు. ఇప్పటికైనా మండల, జిల్లా స్థాయి విద్యాధికారులు అనుమతులు లేని పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అర్హులైన రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలి

సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : అర్హులైన రైతులందరికీ తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలని సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు భట్టు హుస్సేన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రైతు రుణమాఫీ అంశాన్ని నేడు విస్మరించిందని అన్నారు. దేశంలో రోజురోజుకు కుషించుకుపోతున్న వ్యవసాయ రంగాన్ని కాపాడుతూ దేశ ప్రజలకు ఆహార చిరుధాన్య పంటలను అందిస్తున్న రైతులకు ప్రభుత్వం ద్వారా అందవలసిన రైతు రుణమాఫీలను తక్షణమే అందజేయాలని అన్నారు. రుణమాఫీలలో విధించిన కొన్ని అంశాలను సర్దుబాటు చేసి బీద రైతు కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందని అన్నారు. మిగిలిన వారికి పూర్తిస్థాయిలో రెండు లక్ష రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రుణమాఫీ కానీ రైతులందరూ బ్యాంకుల చుట్టూ తిరుగుతూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు శాఖా పరమైన సూచనలను రైతులకు తెలియపరచాలని అన్నారు.అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోతే అన్ని మండల, జిల్లా కేంద్రాలలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

మహారాజ్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 23 2024 (వాయిస్ టుడే) : ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా గత వారం మహారాష్ట్ర కు చెందిన మహంత్ రామగిరి మహారాజ్ అనే వ్యక్తి ఇస్లాం ప్రవక్త మహమ్మద్ పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, అతనిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జామ మసీద్ కమిటీ సభ్యులు బెల్లంపల్లి ఏసీపీని కోరారు. బెల్లంపల్లిలో వారు మాట్లాడుతూ మహారాజ్ చేసిన వ్యాఖ్యలు ముస్లింల మనోభావాలు దెబ్బతిసేవిధంగా, దేశ ఐక్యతకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని, వెంటనే అతనిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జామా మజీద్. ఇమామ్ సాదిఖుల్ ఇస్లాం రజా మజీద్ ఇమామ్, యూనుస్ రజా అధ్యక్షులు ఎండి అఫ్సార్, రజా మసీద్ అధ్యక్షులు ఎండి ఖలీల్, మద్రాస అధ్యక్షులు మిర్జా మెహబూబ్ బైగ్, గౌస్ ఏ అజాం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ముక్తార్ ఖాదిరి, ఈద్గా అండ్ కబరస్థాన్ అధ్యక్షులు మిర్జా ఖదీర్ బైగ్ మత గురువులు మత పెద్దలుపాల్గొనడం జరిగింది.

31లోగా అంబేద్కర్ ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు చేసుకోవాలన్న ప్రిన్సిపాల్ శంకర్

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యయన కేంద్రం

బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ

ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. ఏకాంబరం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 23 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతలు కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.ఏకాంబరం కోరారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు. బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లను 9640279766, 9346791768, 9502262490 సంప్రదించాలని కోరారు.

రిటైర్డ్ పీఈటీ గోపాలంకు ఘనంగా సత్కారం

మక్తల్ ఆగస్టు 23 వాయిస్ టుడే ప్రతినిధి: ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ సర్వసభ్య సమావేశము ఈ నెల 23న మహబూబ్నగర్ ఎన్జీవో భవన్లో నిర్వహించడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ,మహబూబ్నగర్ ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు, ఒబెదుల్ల కొత్వాల్ ముఖ్య అతిథిగా హాజరైనారు .ఈ సమావేశంలో మక్తల్ విశ్రాంత పీఈటి బి. గోపాలం ఖో ఖో క్రీడకు ఉచితంగా సేవలందిస్తున్నందుకు ,క్రీడా రంగానికి ఎనలేని సేవలు అందిస్తున్నందుకు, ఓబేద్దుల కొత్వాల్ శాలువాతో, పూలమాలతో ఘనంగా సన్మానించి ,పీఈటీగా ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా, 70 ఏళ్ల వయసులో క్రీడా రంగానికి సేవలందించడం అభినందనీయమని, గోపాలములు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, గోపాలమును గురించి ఎంత చెప్పినా తక్కువేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒబెదుల కొత్వాల్ మాట్లాడుతూ ఖో ఖో క్రీడకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విలియం, నిర్వాహణ కార్యదర్శి ఆర్. బాల రాజయ్య, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు ఖో ఖో సంబంధించిన పీడీలు, పీఈటీలు జాతీయస్థాయి ఖో ఖో క్రీడాకారులు హాజరై ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు కొత్వాల్ జిల్లా అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు తప్పుకున్నందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫీడీలు, పీఈటీలు రమేష్ ,నిరంజన్, భాస్కర్ ,వెంకటేష్ ,రూప, తులసి ,సత్యనారాయణ, డి. నిరంజన్ 50 మంది ఖో ఖో సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో విద్యుత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

నియోజకవర్గంలో 220KV సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష..

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యతతో కూడిన విద్యుత్ అందించాలని అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఐదు మండలాల్లో 7 సెక్షన్లు మాత్రమే ఉన్నాయని, మండలానికి రెండు సెక్షన్ల చొప్పున పది సెక్షన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 220 %ఖఎ% సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలు, రైతులకు నిరంతర విద్యుత్ సదుపాయం కొరకు మరో మూడు కొత్త సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సామర్థ్యం గల సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు అందించాలని.. వాటి మంజూరీ కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. నియోజకవర్గంలో 1,23,175 సర్వీసులు ఐదు మండలాల్లో ఉన్నాయన్నారు. అందులో 40 వేల కనెక్షన్లు వ్యవసాయానికి సంబంధించినవని తెలియజేశారు. ప్రతి సంవత్సరం సుమారు 1000 మంది రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. డీఈ, ఏఈ లు వారి సబ్ స్టేషన్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని తెలియజేసారు. ఎస్సీ ఎస్టీ కాలనీలలో మెరుగైన విద్యుత్ సరఫరా కొరకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. ఇళ్లపై వెళుతున్న హై టెన్షన్ వైర్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అందుకు అవసరమయ్యే నిధుల కొరకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. వనపర్తి లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన మీటర్లు మంజూరు చేయాలన్నారు. రఘునాథపల్లి పరిధిలో వ్యవసాయ కనెక్షన్లు అత్యధికంగా ఉన్నాయని, 220 కెవి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని, అలా కాని పక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వ్యవసాయ భూముల దగ్గర వేలాడుతున్న వైర్ల కారణంగా కూడా విద్యుదాఘాతంతో ప్రజలు, సిబ్బంది మృత్యువాత పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వివరించారు. నియోజకవర్గంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులకు ఆదేశాలిచ్చారు. విద్యుత్ ఓల్టేజ్, విద్యుత్ లైన్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని పేర్కొన్నారు. తదుపరి సమీక్ష నాటికి అధికారులంతా పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. విద్యుత్ ప్రజావాణితోపాటు, గ్రామస్థాయి ప్రజావాణి నిర్వహించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని చెప్పారు. అలాకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్.ఈ వేణుమాధవ్, జనగామ డీ.ఈ లక్ష్మీనారాయణ, ఘనపూర్ డీ.ఈ హుస్సేన్ నాయక్ , డీ.ఈ ఎమ్మార్టీ విజయ్ కుమార్, డీ.ఈ టెక్నికల్ గణేష్, ఎస్ఏఓ జయరాజు ఇతర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనం త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేసిన సంఘం నాయకులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 23 2024 (వాయిస్ టుడే) : తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని అంబెద్కర్ భవన్ సమీపంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. దళిత సంఘాల నాయకులు కుంభాల రాజేష్, ఎల్తురి శంకర్ లు మాట్లాడుతూ 2017 లో గత ప్రభుత్వ హయాంలో బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి ఫంక్షన్ హాల్ ప్రక్కన అంబెద్కర్ భవనానికి 3 ఎకరాల భూమి కేటాయించడం సంతోషకరమైనప్పటికీ కొంత భూమి కొన్ని కుల సంఘాల పేరు చెప్పి కబ్జా చేయడానికి ప్రయత్నించడం భవనం పూర్తి కాకపోవడం చాలా బాధాకరమైన విషయం కొంతమంది కూరగాయలు హోల్ సెల్ దుకాణాలంటూ కిరాయిలు వసూలు చేయడం అదేవిధంగా కొంతమంది కాంట్రాక్టర్ ముసుగులో ఇసుక కంకర అక్కడ్నుంచి తరలిస్తూ కిరాయిలు తీసుకోవడం భూమి అంబేద్కర్ భవనానికి కేటాయిస్తే అంబేద్కర్ భవనం స్థలంలో కిరాయిలు వసూలు చేయడం విడ్డూరంగా ఉంది. ఇందులో ప్రభుత్వ అధికారులు కూడా భాగస్వాములు అయినట్టు వినికిడి గతంలో ఇట్టి విషయమై అప్పటి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది. కలెక్టర్ స్పందించి వెంటనే అంబెద్కర్ భవనాన్ని పూర్తి చేయాలని కోరుకుంటున్నాము. గత అంబేద్కర్ భవన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల భవనం ఆగింది ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. వెంటనే బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకట స్వామి స్పందించి తక్షణమే అంబేద్కర్ భవనం పనులు ప్రారంభించాలని దళిత సంఘాల నుండి డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రత్నం ఐలయ్య, బుర్స గోపాల్, సబ్బాని రాజ నర్సు, ఆకునూరి రాజ కుమార్, ఇప్ప చంద్ర శేఖర్, సుంకిత సమ్మయ్య, జంజర్ల రవిరాజ్, బందెల మురళి, దాసరి ప్రతాప్, పైడిమల్ల చంద్ర శేఖర్, మద్దెల గోపి, పాముల రాయలింగు, నంది కొమురయ్య, పట్నం చక్రధర్, భూపెల్లి శ్రీధర్, బట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన స్టేట్ టాస్క్ఫోర్స్ టీం

సూర్యాపేట ఆగస్టు 23(వాయిస్ టుడే ప్రతినిధి.) కోదాడ ,హుజూర్నగర్ నియోజకవర్గం లో గల పలు గురుకుల పాఠశాలను, అంగన్వాడి సెంటర్లను స్టేట్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీ%శీ% ఓఎస్డి ఎం ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. చిలుకూరులోని అంగన్వాడి సెంటర్ తో పాటు ఆకుపాముల లో గల బీసీ బాలుర గురుకుల పాఠశాల, చిలుకూరు మీట్స్ కళాశాలలో గల బిసి మహిళా గురుకుల పాఠశాల తో పాటు హుజూర్నగర్ లోని మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలను వారు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా పాఠశాల ఆవరణలు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా , విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకొని వారితో పాటు కలిసి భోజనం చేశారు. అదేవిధంగా బియ్యం నాణ్యతను, వంట సామాగ్రిని ఉపయోగించే సరుకులను ఎక్కడ స్టోర్ చేస్తున్నారు అని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం ఇవ్వాలని, క్వాలిటీ వంట సరుకులు తీసుకురావాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి ,ఎస్ ఐ జంగయ్య ,కోదాడ డిటిసిఎస్ ఎం రామ్ రెడ్డి ఉన్నారు.

అడ్డాకుల ఏఈ నిర్లక్ష్యంతో ప్రవేట్ కార్మికుడు రవి విద్యుత్ షాక్‌తో మృతి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 23: దేవరకద్ర నియోజకవర్గ అడ్డాకుల మండలంలోని కాటారం తాండ దగ్గర విద్యుత్తు పనుల నిమిత్తం ఆ శాఖ అధికారులు ప్రైవేటు వ్యక్తులతో పనులు నిర్వహించారు, సబ్ స్టేషన్ లో లైన్మెన్ ఆపరేటర్ గా పని చేస్తున్న వెంకటేశ్వర్లు ఒక పిడర్ కి బదులు మరో ఫీడర్ విద్యుత్ సప్లై ఎల్సీ ఇవ్వడంతో, ప్రైవేట్ విద్యుత్ కార్మికుడు రవి మృతి చెందాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైందని మండల వాసులు విద్యుత్ శాఖ అధికారులపై మండిపడుతున్నారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు, పూర్తి వివరాలు ఇలియాల్సి ఉంది.

వసతి గృహాలలో నాణ్యతతో కూడిన వంట సరుకులు సరఫరా చేయాలి: ఐటిడిఏ పిఓ బి. రాహుల్

(భద్రాచలం, ఆగస్టు 23) గిరిజన వసతి గృహాలలో నాణ్యతతో కూడిన వంట సరుకులు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. 2024-25 సంవత్సరమునకు గాను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులపాఠశాలు కళాశాలలు, వసతి గృహాలలో, నాణ్యతతో కూడిన వంట సరుకులు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శుక్రవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ మరియు ఆర్సిఓ గురుకులం నాగార్జునరావు, డి యం జిసిసి దావీద్ మరియు ఏజెన్సీల ద్వారా సరఫరా అయ్యే వంట సరుకుల కొరకు నిర్వహించిన టెండర్ ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. ఆశ్రమపాఠశాలలు ,వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని ,విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికరమైన ఆహారం అందించడానికి మరియు విద్యార్థినీ విద్యార్థులకు కాస్మోటిక్ సరఫరా చేయడానికి, జిల్లాలోని పేరుగాంచిన ఏజెన్సీల ద్వారా టెండర్ ప్రక్రియ ద్వారా కమిటీ సభ్యుల సమక్షంలో ఎంపిక చేయడం జరిగిందని, వంటకి సంబంధించిన నిత్యవసర సరుకులు మరియు కాస్మోటిక్స్ నాణ్యతతో కూడినవి సరఫరా చేయాలని ,ఏమాత్రం కల్తీ సరుకులు గనుక సరఫరా చేస్తే విద్యార్థిని ,విద్యార్థుల యొక్క ఆరోగ్యం పాడైపోవడమే గాక వారి యొక్క చదువుకు భంగం కలుగుతుందని, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన సరుకులు, కాస్మోటిక్ సరఫరా చేయాలని ,పాఠశాలల నుండి కానీ, వసతి గృహాల నుండి కానీ, సరుకులు, కాస్మోటిక్ సరఫరా విషయంలో ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిసిసి అధికారులు ,మేనేజర్లు, ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్న సరుకులు నాణ్యతగా ఉన్నవి, లేనివి గమనించాలని, నాసిరకంగా ఉన్న సరుకులు, కాస్మోటిక్ పాఠశాలలకు సరఫరా కాకుండా చూడాలని అన్నారు. సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లు పాఠశాలకు, వసతి గృహాలకు ఏజెన్సీదారులు సరఫరా చేస్తున్న వంటకు సంబంధించిన నిత్యవసర సరుకులు మరియు కాస్మోటిక్ పూర్తిగా పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలని ఆయన అన్నారు. నాసిరకంగా ఉన్న సరుకులు సరఫరా చేస్తే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వికాసం పాఠశాల హెచ్ఎం. అరుణకుమారి, ఏటీడీవోలు అశోక్ కుమార్, సత్యవతి, జిసిసి మేనేజర్ లక్ష్మోజి నర్సింగ్ రావు పాల్గొన్నారు.

హైదరాబాద్ లో జరిగే ఓబీసీ న్యాయవాదుల తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేద్దాం

వెనుకబడిన తరగతుల ఉద్యమంలో బీసీ న్యాయవాదులు ముందుండాలి

లక్కినేని సత్యనారాయణ, కొత్తగూడెం జిల్లా బార్ అధ్యక్షులు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 23) కోర్టు ఆవరణలో ఉదయం ఓ బి సి, ఐ ఎల్ పి ఏ వాల్ పోస్టర్ కొత్తగూడెం జిల్లా బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం వారు కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ స్వతంత్రం సిద్ధించి ఇన్ని సంవత్సరాలు గడిచిన మండల కమిషన్ నివేదిక సమర్పించి 40 ఏళ్ళు దాటిన వెనుకబడిన తరగతుల బీసీలకు న్యాయం జరగకపోగా అన్యాయం జరుగుతూనే ఉందని , "ఓబీసీ సమస్యల"పై 'ఓబీసీ న్యాయవాదుల' సెన్సిటైజ్ చేసి 'ఓబీసీ ఉద్యమం'లో, "విశాల బహుజన ఉద్యమం"లో భాగస్వాముల చేయడానికి ఐ ఎల్ పి ఏ ఓబీసీ న్యాయవాదుల తెలంగాణ రాష్ట్ర స్థాయి సదస్సును 25-08-2024న జే ఎన్ ఎఫ్ ఏ యు (జవహర్లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ అట్ మాసబ్ ట్యాంక్ ఎట్ మాసబ్ ట్యాంక్ హైదరాబాద్ హైదరాబాద్ ఆడిటోరియమ్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మొత్తం 5 సెషన్స్ గా నిర్వహిస్తుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రావాణా %ఉ% బిసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ విశిష్ట అతిథులుగా తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ నందగారు, తెలంగాణ బి.సి. కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం క్రిష్ణమోహన్ రావు, ఇతర అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ బి.ఎస్. ప్రసాద్ , తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్స్ బి. శంకర్ చలకాని వెంకట్ యాదవ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ బార్ అసోసియేషన్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జీవన్ కుమార్, ప్రముఖ సామాజిక హక్కుల న్యాయవాది రాపోల్ భాస్కర్, ఐ ఎల్ పి ఏ టి ఎస్ అధ్యక్షులు పొన్నం విజయదేవరాజు గౌడ్ లు తమ సందేశాలని ఇవ్వడానికి సమ్మతించారు. ఈ ప్రారంభ సమావేశానికి ఐ ఎల్ పి ఏ ఎల్ టి ఎస్ ఉపాధ్యక్షులు పూస మల్లేష్ అధ్యక్షత వహిస్తారు.

అలాగే ఓబీసి కుల జనగణన జరపకుండా గత 75 సంవతసరాలుగా పాలక అగ్రవర్ణ, అగ్రకుల ప్రభుత్వాలు ఏవిధంగా ఓబీసీ సమాజాన్ని మభ్యపెడుతున్నాయో, కుల జనగణనకు ఓబీసీల అభివృద్ధికి ఎలాంటి అంతస్సంబంధం ఉందో, వాటి సాధనకు ఓబీసీ న్యాయవాదులు నిరనిర్వహించాల్సిన చారిత్రాత్మక పాత్రపై తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం క్రిష్ణమోహన్ రావు ప్రసంగిస్తారు. రెండవ సెషన్ లో గత 75 సంవత్సరాలుగా ఓబీసీలకు రాజ్యాంగంలో ఆర్టికల్ 340 ప్రకారం వారి జనాభా దామాషా ప్రకారం రిప్రజెంటేషన్ ఇవ్వాలని చెప్పినప్పటికీ అది అమలుకాకుండా చేయడానికి అగ్రవర్ణ పాలకవర్గాల పలు కుట్రలను పన్నుతున్నా ఉన్నత న్యాయస్థానాలైన సుప్రీంకోర్టు, పలు రాష్ట్రాల హైకోర్టులు ఆ ఆర్టికల్ అమలుకు చొరవ చూపకుండా, అగ్రవర్ణ పాలక వర్గాల, కులాలకు వంతపాడే వైఖరికి కారణం కానిస్టిట్యూషనల్ కోర్టులైన సుప్రీంకోర్టు, హైకోర్టులలో ఓబీసీలకు చెందిన న్యాయమూర్తులు(జడ్జీలు) ఓబీసీ జనాభా దమాషా పక్కన పెడితే కనీస ప్రాతినిధ్యం కూడా లేకపోవడమే అందుకు కారణమని, న్యాయవ్యవస్థ అగ్రవర్ణ, అగ్రకుల స్వభావాన్ని ఆచరణలో చూపడమే అందుకు కారణమని, అందువల్ల ఓబీసీల న్యాయమైన వాటా అన్ని రంగాలలో సాధ్యం కావాలంటే కీలమైన జ్యుడీషియరీలో ఓబీసీలకు తమ జనాభా దమాషా మేరకు వాటా రావాల్సిన ఆవశ్యకతపై కర్ణాటక రాష్ట్రానికి చెందిన సీనియర్ న్యాయవాది, హక్కుల కార్యకర్త బాలన్ సవివరంగా ప్రసంగిస్తారు. అనంతరం జరిగే మూడవ సెషన్ లో కేంద్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో తెచ్చిన మహిళా రిజర్వేషన్ చట్టంలో ఓబీసీ మహిళలకు వారి జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక వాటాను కోటాలో కోటాగా ఏర్పాటు చేయకపోవడం మూలంగా ఆ చట్టం ఏ విధంగా తిరిగి అగ్రవర్ణ, అగ్రకుల పాలక వర్గాలకు ఉపయోగ పడుతుందో వివరించడమేకాక, ఆ చట్టంలో ఓబీసీ మహిళల వాటాకై సవరణకై దేశ వ్యాపిత ఆందోళనకు ఓబీసీ సమాజం సిద్ధంకావాల్సిన ఆవశ్యకతపై వారు గణాంకాలతో సహా పలు మహారాష్ట్ర పణేకు చెందిన సీనియర్ న్యాయవాది, మూల్నివాసీ మహిళాసంఘ్ నాయకురాలు వాసంతీ నలవాడే వివరిస్తారు. తదుపరి నాలుగవ సెషన్ లో బహుజన నాయకులు, ఊస్మానియా యూనివర్శిటీ ప్రొఫసర్ సింహాద్రి గారు గత 75 సంవత్సరాలుగా పాలక అగ్రవర్ణాలు, అగ్రకులాలు అన్ని రాజకీయ పార్టీలలో ఓబీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం అందకుండా ఎలా చేస్తున్నారో, జనాభా దామాషా ప్రకారం ఓబీసీలకు అన్ని రాజకీయ పార్టీలలో, వేదికలలో రాజకీయ ప్రతినిధ్యం లేకపోవడం మూలంగా ఓబీసీ సమాజం ఎలా అన్ని రంగాలలో నష్టపోతూ వస్తుందో, పాలక వర్గాలు ఓబీసీలను కేవలం తమ రాజకీయ ఎదుగుదలకు ఓటర్లుగా, పావులుగా వాడుకోవడమే కానీ, ఓబీసీలు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగకుండా ఎలా అడ్డుకుంటున్నారో, అలాగే ఓబీసీలు తమ న్యాయమైన వాటా సాధనకై స్వతంత్ర రాజకీయ నిర్మాణం చేసుకోవాల్సిన ఆవశ్యకథపై సవివరంగా ప్రసంగిస్తారు.

అనంతరం ఈ సదస్సు పలు తీర్మాణాలను సభా వేధికపై ప్రకటిస్తుంది. అనంతరం ముగింపు సెషన్ లో ఐ ఎల్ టి ఏ జాతీయ నాయకులు ఓబీసీ సమాజం తమ న్యాయమైన వాటాను తన జనాభా దమాషా ప్రకారం సాధించుకోవడానికి ఓబీసీ న్యాయవాదుల పాత్రపై, అలాగే ఓబీసీలు తమ హక్కుల సాధనకు బహుజనులైన ఎస్సీ ఎస్టీ కన్వర్టెడ్ రిలీజ్డ్ మైనారిటీస్ తో చేతులు కలిపి ముందుకు సాగుతూ బహుజనోద్యమాన్ని బలోపేతం చేయడం ద్వారానే బహుజనులందరూ తమతమ న్యాయమైన వాటాను సాధించుకంటారని, ఆ దిశగా ఓబీసీ న్యాయవాదుల, ఓబీసీ సమాజం అడుగులు వేయాల్సిన ఆవశ్యకథపై ప్రసంగిస్తారు.

ఈ సదస్సును విజయవంతం చేయడానికి తెలంగాణ అన్ని జిల్లాలనుండి ఓబీసీ న్యాయవాదులు, ఓబీసీ న్యాయవాదుల న్యాయమైన పోరాటానికి మద్దతుగా సంఘీభావం తెలియజేస్తూ మిగతా సెక్షన్ల బహుజన న్యాయవాదులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా కదిలి వచ్చి సదస్సును విజయవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు సింగు ఉపేందర్, జె .గోపికృష్ణ , విజయ్ భాస్కర్ రెడ్డి, పెసరమిల్లి నాగేశ్వరరావు, స్పోర్ట్స్ సెక్రటరీ ధూళిపాల రవి , నరసింహాజు నరసింహ చారి, సంజీవరావు, లక్కినేని వెంకట దుర్గారావు , టి నరేంద్రబాబు , సంకు బాపన అనుదీప్ , ఉప్పు శెట్టి సునీల్ , దొడ్డ సమంత్, వడ్లకొండ హరి , మారపాక రమేష్ కుమార్, సక రామకృష్ణ, నందా గురుమూర్తి, ఖాదర్, ఉప్పు అరుణ్ నాయుడు , ధరావత్ రాధాకృష్ణ, కనకం చిన్నికృష్ణ , మధుకర్, సలీం మియా , అంకం మల్లేష్ , పడి సిరి శ్రీనివాస్ , శ్రీరాముల రవి, కృష్ణ ప్రసాద్, యాసా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు లేకుండా మహాధర్న

వాయిస్ టుడే ఆగస్టు 23(గుమ్మడిదల మండల్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా) బొంత పల్లి గుమ్మడిదల మండల అధ్యక్షుడు పుట్టా నర్సింగరావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల వరికింది ఏమీ లేదని , రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని బిఆర్ఎస్ తన స్వార్థ రాజకీయాల కోసం తప్పుడు ఆరోపణలు మానకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని గ్రామాలలో వీధుల్లో బిఆర్ఎస్ నాయకులను తిరగనివ్వమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, తులసి దాస్, దోమడుగు మాజీ ఎంపిటిసి గోవర్ధన్ గౌడ్ అన్నారం ప్రతాప్ రెడ్డి మరియ బొంతపల్లి విలేజ్ ప్రెసిడెంట్ ఎండి ఆజాం నాయకులు కుమ్మరి నాగరాజ్, గార్యాల మల్లేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారుద.

ఓడిపోయిన బుద్ధి మారలేదు

వాయిస్ టుడే ఆగస్టు 23(గుమ్మడిదల మండల్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా) బొంత పల్లి రైతు రుణమాఫీ పై బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు సరికాదని గత 10 సంవత్సరాల్లో రైతులకు ప్రజలకు చేసింది ఏమీ లేదని గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పిన బిఆర్ఎస్ నాయకులకు సిగ్గు రాలేదని కాంగ్రెస్ నాయకుడు కుమ్మరి నాగరాజ్ తెలిపారు.

పార్కులకు పునఃర్ వైభవం తీసుకువస్తాం

హైడ్రా తరహా నగరంలో డీసీపీ స్థాయి అధికారిని నియమించబోతున్నాం

పార్క్ అవరణాల్లో అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా చూడాలి

వాయిస్ టుడే, హనుమకొండ: నగరంలో అన్యాక్రాంతమైన పార్కులకు పునఃర్ వైభవం తెస్తామని పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని చిల్డ్రన్స్ పార్క్ ఆవరణలో 15వ ఆర్థిక సంఘం 2 కోట్ల నిధులతో నిర్మించబోతున్న అంగవైకల్య పిల్లలకు వసతి గృహం, ఆడిటోరియం నిర్మాణం, పార్క్ సుందరికరణ కోసం శుక్రవారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, నిర్ణత సమయంలో అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణం చేపట్టే ప్రదేశాన్ని పరిశీలించారు. పార్క్ ఆవరణలో నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా చెట్లను పరిరక్షించేలా ప్రణాళికలను ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా పార్కు ఆవరణ మొత్తం కలియాతిరిగి పరిశీలించారు. పార్క్ ఆవరణలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను వెంటనే తీసేయలని అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. నిత్యం ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే కనీస బాధ్యత మనపై ఉందని వారు అన్నారు.

గత పది సంవత్సరాల్లో లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేని భారత రాష్ట్ర సమితి

రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు

భారత రాష్ట్ర సమితి పార్టీపై ధ్వజమెత్తిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

..ఖమ్మం జిల్లాలోని బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది..

ముదిగొండ మండలం ఆగస్ట్ 33 వాయిస్ టుడే : లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినా రుణమాఫీ చేయలేక చేతులెత్తేసిన మీరు రైతుల ఆగ్రహానికి గురి అయిన మీరు ఈ రోజు తగుదునమ్మాని ధర్నాలు చేసినంతమాత్రాన రైతులు నమ్మటానికి సిద్ధంగా లేరు అని గుర్తించాలి. ఇలాంటి కార్యక్రమాలు మీరు చేసినట్లయితే రుణమాఫీ అయిన రైతులు మీ ఇళ్లను ముట్టడించటానికి సిద్ధంగా ఉన్నారు. గత మీ ప్రభుత్వం లో రైతులందరికీ లక్ష రూపాయలు రుణమాఫీ చేసి ఉంటే ఇన్ని వేల కోట్ల రూపాయల బ్యాంకుల్లో రైతులు బకాయిలు ఉండే వారు కాదు కదా.మీరు లక్ష వరకు రుణమాఫీ చేస్తాము అని చెప్పి మీరు రైతులందరికీ బ్యాంకుల్లో లక్ష రూపాయలు జమ చేశారా ? కానీ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన నెల గడవక ముందే 31 వేల కోట్లకు గాను 18 వేల కోట్లు బ్యాంకు లలో జమ చేసినారు.ఇంకా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంద. మాట ఇచ్చిన ప్రకారం అర్హత ఉన్న ప్రతి రైతుకు 2 లక్షలు రుణమాఫీ జరుగుతుంది రైతులు ఎవరు అధైర్య పడవద్దు బిఆర్ఎస్ మాయ మాటలకు మోసపోవద్దు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 1,73,329 మంది రైతులకు రుణమాఫీ జరిగింది 1183 కోట్లు ఈ జిల్లాలో జమ చేయడం జరిగింది.ఇంకా సుమారుగా 10 వేల మంది రైతులు వారికి రుణమాఫీ కాలేదు అని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది మిగిలిన అర్హులు అయినా రైతుల దగ్గరికీ వ్యవసాయ అధికారులు వెళ్ళి ప్రతి రైతును కలిసి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన వెంటనే రుణమాఫీ చేయడం జరుగుతుంది. రుణమాఫీ అయినా రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని అన్ని బ్యాంకు లను ప్రభుత్వం ఆదేశించడం జరిగింది.బ్యాంకులలో పని వత్తిడి కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యంగా జరుగుతుంది. వ్యవసాయ సిజన్ మొదలు అయింది కనుక బ్యాంక్ వారు వెంటనే రుణాలు మంజూరు చేయాలి అని కోరుతున్నాము. కొంత మంది రైతుల కోసం ప్రాణ త్యాగం చేస్తాము అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు గత ప్రభుత్వంలో రుణమాఫీ కానప్పుడు భారత రాష్ట్ర సమితి నాయకులు ఎందుకు మాట్లాడలేదో తెలపాలన్నారు.

బీసీ కాలనీలో శ్రావణ మాసం మూడవ శుక్రవారం భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: శ్రావణ మాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజలు భక్తి శ్రద్ధలతో ఇంటింటా మహిళలు జరుపుకున్నారు. యాదగిరిగుట్ట లోని, బీసీ కాలనీ మహిళలు. ఉపవాస దీక్ష చేపట్టి శ్రీ వరలక్ష్మీ దేవి మండపాన్ని లోటాస్ పువ్వులు, రకరకాల పువ్వులతో అలంకరణ చేసి, నైవేద్యాలు ప్రసాదాలు వరలక్ష్మీ దేవి కి సమర్పించారు.. వ్రతంలో చారుమతి కథను వివరించుకున్నారు.పాటలు పాడుతూ తమకు అష్ట ఐశ్వర్యాలు సౌభాగ్యాలను పిల్లపాపలు ఆయురారోగ్యాలు ఇమ్మని లక్ష్మీ దేవినీ వేడుకున్నారు.ముతాయిదువులకు వాయినాలు ఇచ్చికున్నారు.

విద్యార్థులకు మలేరియా డెంగ్యూ వ్యాధులు పై అవగాహన సందస్సు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 23: నవాబు పెట్ మండల్ కేంద్రంలో వ్యాధుల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని డెంగ్యూ వ్యాధి విస్తరించే అవకాశం ఉన్నందున, ముందు జాగ్రత్త చర్యగా దోమల నియంత్రణలో నవాబుపేట లోని చాణిక్య టాలెంట్ స్కూల్ లోపల పైరాత్రం మందును పిచికారి చేయించి, విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని. వ్యాధి సోకకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల తీసుకోవాలని తెలిపారు , ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జానకి రాములు, శరభలింగం, శ్రీనివాసులు హెల్త్ అసిస్టెంట్స్ స్థానిక ఏఎన్ఎం శారదమ్మ మరియు శకుంతల, గోపాల్ మరియు పాఠశాల సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు సరోజ మాధవి పాల్గొన్నారు.

పాలమూరు జిల్లా డీసీసీ చైర్మెన్‌గా మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నిక

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 23 : ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీబీ చైర్మన్ గా పాన్ గల్ సింగిల్ విండో చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నాలుగున్నరేళ్ల క్రితం జరిగిన ఎన్నికలలో బీఆర్ఎస్ ఏకంగా 13 స్థానాలను గెలుచుకొని డిసిసిబి చైర్మన్ పదవిని దక్కించుకుంది. చైర్మన్ గా ఉన్న నిజాం పాషా అనారోగ్యానికి గురి కావడంతో. ఇటీవల ఆయన తన పదవికి రాజీనామా చేశారు. దాంతో చైర్మన్ ఎంపిక అనివార్యం అయ్యింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బిఆర్ఎస్ నుండి గెలుపొందిన మెజారిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ వైపు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రక్రియ ఆరంభం అయ్యింది. నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు విష్ణువర్ధన్ రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయడంతో. సంబంధిత ఎన్నికల అధికారులు ఎన్నిక ఏకగ్రీవం అయినట్లుగా ప్రకటించారు. మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా ఇద్దరు డైరెక్టర్లు మినహాయించి 11 మంది డైరెక్టర్లు ఎన్నికలకు హాజరయ్యారు. చైర్మన్ గా ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డిని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాసరెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, శ్రీహరి, మెగా రెడ్డి, అనిరుద్ రెడ్డి, పరిణికా రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేద్ ఉల్లా కొత్వాల్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చింతలపాలెం నూతన వ్యవసాయ అధికారిగా బాధ్యతలు

వాయిస్ టుడే. న్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల వ్యవసాయ అధికారిగా శశాంక్ ఈ రోజు బాధ్యతలు తీసుకున్నారు. గతంలో సంగారెడ్డి రైతు శిక్షణ కేంద్రంలో ఏడు సంవత్సరాలు పైగా పనిచేసిన అనుభవం అనంతరం చింతలపాలెం మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించటం జరిగింది.

పాములపర్తిలో పిచ్చి కుక్కల స్వైర విహారం

వాయిస్ టుడే ఆగస్టు 23(సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల్ పాములపర్తి గ్రామంలో గత రెండు మూడు రోజుల నుండి కొన్ని పిచ్చి కుక్కలు తిరుగుతు గ్రామస్తులను కారుస్తున్నాయి.. ఈ రోజు ఉదయం నుండి చిన్న పిల్లలను ,పెద్దలను ఐదుగురిని కరిచాయి. వెంటనే బాధితులు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ఇలా చిన్న పిల్లను, ముసలి వాళ్ళు కరుస్తుండడం తో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి పిచ్చి కుక్కలను కాపాడాలని కోరుతున్నారు.